ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 07, జూన్ 2026 16 పేజీలు






# నయాబ్ నయవంచన..!

**ర్యాంపు పేరుతో రూ.౨౦ లక్షల దోపిడి**

**ఇసుక ర్యాంపు ఎర.. బాధితుల బతుకులు బజారు!**

**ఐదేళ్లుగా మోసం.. చివరకు ఇంటి ముందు ధర్నా!**

**మంత్రి, ఎమ్మెల్యేకు మొర.. ఫలితం శూన్యం**

**ప్రాణాలు పోయినా కదలమన్న బాధితులు!**

**ర్యాంపు రాలేదు.. అప్పులే మిగిలాయంటూ ఆవేదన**

16వ పేజీలో...

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త

# విత్తన దుకాణాలపై టాస్క్ ఫోర్స్ దాడులు

**వార్త కథనానికి స్పందించిన వ్యవసాయ, పోలీస్ అధికారులు**

**పలువురు సీడ్స్ డీలర్స్‌కి, దుకాణాల యజమానులకు హెచ్చరికలు జారి**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నా టాస్క్ ఫోర్స్ చర్యలు లేని వయనాన్ని వివరిస్తూ శనివారం ప్రచురించిన వార్త కథనానికి వ్యవసాయ, పోలీస్ అధికారుల నుండి స్పందన లభించింది. జిల్లాలో టాస్క్ ఫోర్స్ జాడేవిది? అనే కథనం జిల్లా వ్యాప్తంగా చర్చిని అంశంగా మారింది. నకిలీ విత్తనాలను




2వ పేజీలో...










## జిల్లావ్యాప్తంగా విత్తన దుకాణాలపై టాస్క్ ఫోర్స్ దాడులు

### మొదటి పేజీ తరువాయి..



విక్రయించే వారిపై వ్యవసాయ, పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, ఆ వైపుగా ఎలాంటి ముందస్తు చర్యలు లేని కారణంగా మారుమూల ప్రాంతాలలో సీడ్స్ కంపెనీల ప్రతినిధులు రైతులకు నకిలీ విత్తనాలు ముట్టజెప్పి లక్షల రూపాయలు దండుకుంటు న్నారనే విషయాన్ని వార్త తెలుగులోకి తీసుకొచ్చింది. గత రెండు మూడు సంవత్సరాలుగా ఖమ్మం జిల్లాలో నకిలీ విత్తనాల కారణంగా రైతుల నష్టపోతున్నారనే వార్త వివరించింది. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ, పోలీస్ అధికారుల తో సంయుక్తంగా ఏర్పాటు చేసే టాస్క్ ఫోర్స్ సరైన రీతిలో పనిచేయకపోవడం వలన నకిలీ విత్తనాల ఘటనలు అనేకం వెలుగులోకి రావడం జరుగుతుందనే విషయాన్ని వార్త కథనంలో వెల్లడించడం జరిగింది . దీనికి స్పందించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య శనివారం ఉదయాన్నే వ్యవసాయ శాఖ అధికారులతో జూమ్ మీటింగ్ ఏర్పాటు చేసి అన్ని మండలాల్లో విత్తన దుకాణాలలో టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. దీంతో జిల్లాలో ఏన్కూరు, తల్లాడ, కామేపల్లి, ఖమ్మం, పెనుబల్లి, వేంసూరు సత్తుపల్లి, కొనిజర్ల తదితర మండలాల్లో వ్యవసాయ శాఖ, పోలీస్ అధికారులు సంయుక్తంగా విత్తన దుకాణాలపై దాడులు నిర్వహించి నిల్వలను తనిఖీ చేశారు. అదేవిధంగా జిల్లాలో సీడ్స్ కంపెనీల ప్రతినిధులు ఎక్కడైనా రైతులకు బలవంతంగా విత్తనాలను విక్రయిస్తున్నారా అనే విషయాన్ని ఆరా తీశారు. రైతులను బలవంతంగా ఏదైనా కంపెనీలకు సంబంధించిన విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.. ఈ దాడుల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తో పాటు ఆయా మండలాల వ్యవసాయ శాఖ అధికారులు ఎస్సైలు, సిఐలు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియకు ముందస్తు ప్రణాళిక అవసరం

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త**


కేంద్ర ప్రభుత్వం, మోదీ, అమిత్ షా ల కుట్రలో భాగమే ఈ సర్ ప్రక్రియ అని బిజెపి కి అనుకూలంగా ఉన్న ఓటర్లను జాబితాలో ఉంచి అనుకూలంగా లేని ఓటర్లను తొలగించడమే ఈ ప్రక్రియ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. గతంలో సర్ ప్రక్రియ జరిగిన రాష్ట్రాల్లో సజావుగా జరగలేదని, పశ్చిమ బెంగాల్ లో అప్పీల్ సక్సెస్ 61.43 అంశం, బీహార్ లో తొలగించబడిన ఓట్లు 47 లక్షల మందిలో ఇంచుమించు 28,87,210 మంది ఓటు హక్కుకు అర్హులనే నిర్ణయానికి సహేతుకంగా రావచ్చు, ఓటర్ జాబితాలో వారి పేర్లు పునః చేర్చునకు వారు పూర్తి అర్హులు అది వారి హక్కు అని, కానీ జరిగింది వేరని అన్నారు .అదేవిధంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన కార్యక్రమం అన్నారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం, తప్పులు సరిదిద్దుకోవడం, కొత్త ఓటర్లను చేర్చడం వంటి అంశాలు ఈ ప్రక్రియ ద్వారా జరుగుతాయని అన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో చాలా మంది ఉద్యోగాలు, ఉపాధి, వ్యాపారాలు, విద్య లేదా ఇతర అవసరాల కోసం తమ స్వస్థలాలను విడిచి ఇతర ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలు, విదేశాలకు కూడా వెళ్తున్నారని ఇలాంటి సమయంలో అధికారులు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించినప్పుడు కుటుంబ సభ్యులు అందుబాటులో లేకపోతే వారి ఓటరు నమోదు ప్రక్రియలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందన్నారు. అందువల్ల SIR కార్యక్రమాన్ని అమలు చేసే ముందు ప్రజలకు అనుకూలంగా ఒక స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉంది. అధికారులు ఏ తేదీల్లో, ఏ ప్రాంతాల్లో పర్యటిస్తారనే విషయాన్ని ముందుగానే ప్రజలకు తెలియజేస్తే వారు తమ వివరాలను నమోదు చేసుకునేందుకు తగిన ఏర్పాట్లు చేసుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఉద్యోగరీత్యా లేదా ఇతర కారణాలతో బయట ఉన్న వారికి ప్రత్యేక అవకాశాలు కల్పించడం, ఆన్‌లైన్ నమోదు విధానాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరవేయడం అవసరం. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనది. అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా ఉండేందుకు అధికారులు అత్యంత జాగరూకతతో ముందస్తు ప్రణాళిక, విస్తృత ప్రచారం, ప్రజలకు అనుకూలమైన విధానాలు అమలు చేయాలని అన్నారు. మ్యాపింగ్, అన్ మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని ఈ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా ఈ సర్ ప్రక్రియను ధీటుగా ఎదుర్కొనేందుకు ఖమ్మం జిల్లా లోని ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ అప్రమత్తంగా ఉండాలని వారి వారి5 బూత్ లలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా కృషి చేయాలని త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజక వర్గాల వారీగా బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ తరగతులు నిహిస్తామని అన్నారు. కావున బూత్ లెవెల్ ఏజెంట్లు , గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ కమిటీ నాయకులు, పెద్దలు అందరు సమిష్టిగా కృషి చేయాలని కోరారు

# ధాన్యం కొనుగోలును పూర్తిచేయాలి

### -వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

రాష్ట్రాన్ని రుతుపవనాలు తాకనున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్, అధనపు కలెక్టర్ అనిల్ కుమార్‌లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని



అన్ని కొనుగోలు కేంద్రాల నుండి తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీలల్లో మిల్లులకు, గోదాంలకు తరలించాలని,

రెండు, మూడు రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యేలా చూడాలన్నారు. అదేవిధంగా జూన్ 9న మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని బస్సులు ఆయా మండలాల నుండి హైద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌కు సాయంత్రం నాలుగు గంటల లోపు చేరుకునే విధంగా చూడాలన్నారు. అలాగే నీటల్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు నిర్వహించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు.

యోగాడే ను నిర్వహించాలని, పిల్లలకు యూనిఫాంలు త్వరగా కుట్టించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఓ నాగలక్ష్మి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, డిఎస్ఓ రమేష్, డిఎం నర్సింహరావు, ఇంటర్మీడియెట్ అధికారి మధార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## 19వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

**మహబూబాబాద్ టౌన్, జూన్ 6, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, కమిషనర్ శనివారం 19వ వార్డులో వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణజ్ఞానేశ్వర్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని డ్రైనేజీలు, పారిశుద్ధ్య సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు గత వర్షాకాలంలో బంధం చెరువు పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన వరద పరిస్థితులను వివరించారు. రాబోయే వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడనున్న నేపథ్యంలో అభివృద్ధి పనులు, డ్రైనేజీ మెరుగుదల, ఇతర అత్యవసర పనులను వెంటనే చేపట్టాలని కోరారు. బంధం చెరువు పరిసర ప్రాంత ప్రజలకు వరదతో ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు. వారి వెంట శానిటేషన్, టౌన్‌ప్లానింగ్ శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## గండి పూడ్చేది ఎప్పుడు...?

**భీమదేవరపల్లి: జూన్ 6 (ప్రభాతవార్త)**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో మొంత తుపాను భారీ వర్షాల కారణంగా గత సంవత్సరం వీరన్న చెరువు కట్ట తెగిపోవడంతో దాదాపు 50 ఎకరాల వ్యవసాయ భూమిలో పంటలు దెబ్బతిని రైతులు తీవ్ర నష్టాన్ని చవి చూశారు. అయితే ఘటన జరిగి సంవత్సరం గడిచినా ఇప్పటి వరకు చెరువు కట్ట మరమ్మతులు చేపట్టకపోవడం ఆందోళన కలిగిస్తోంది. కొత్తకొండ సర్పంచి రమ పలుమార్లు ఇరిగేషన్ శాఖ అధికారులను కలిసి సమస్యను వివరించి, చెరువు కట్ట పునరుద్ధరణ కోసం విజ్ఞప్తి చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు కట్ట దెబ్బతిన్న కారణంగా రైతులు భవిష్యత్తులోనూ ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువు గండి పునరుద్ధరణ పనులు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## వరంగల్ రీజియన్ లో డిప్యూటీ ఆర్ఎం తో సహా పలువురు డిపో మేనేజర్ల బదిలీలు

**జూన్ 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:**

ఆర్టీసీ వరంగల్ రీజియన్ లో డిప్యూటీ రీజినల్ మేనేజర్ మెకానికల్ తో పాటు పలువురు డిపో మేనేజర్లను బదిలీ చేస్తూ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ రీజియన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ) గా పనిచేస్తున్న పి. మహేష్ ను సికింద్రాబాద్ డివిజన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ గా బదిలీ అయ్యారు. వరంగల్ ఏటీఎంగా పనిచేస్తున్న ఎం. మల్లేశయ్య కొల్లాపూర్ డిపో మేనేజర్ గా నియమించారు. భూపాలపల్లి డిపో మేనేజర్ గా పనిచేస్తున్న అమంచ ఇందు ను బస్ భవన్ లోని హెడ్ ఆఫీస్ కి ఏటీఎం గా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ గా పనిచేస్తున్న సిహెచ్ మురళీకృష్ణ ను నియమించారు. జనగామ డిపో మేనేజర్ గా పనిచేస్తున్న ఎస్. స్వాతి ని చెంగిచెర్ల డిపోకు డిపో మేనేజర్ గా బదిలీ చేయగా, ఆమె స్థానంలో షాద్నగర్ డిపో మేనేజర్ గా పనిచేస్తున్న ఎం. ఉషా ను జనగామ డిపో మేనేజర్ గా నియమించారు. నర్సంపేట డిపో మేనేజర్ గా పనిచేస్తున్న కె. ప్రసూనలక్ష్మిని తొర్రూరు డిపో మేనేజర్ గా బదిలీ చేస్తూ ఆమె స్థానంలో మెట్పల్లి డిపో మేనేజర్ గా పనిచేస్తున్నాను ఎం. సరస్వతిని నర్సంపేట డిపో మేనేజర్ గా నియమించారు. తొర్రూర్ డిపో మేనేజర్ గా పనిచేస్తున్న వి. పద్మావతిని హైదరాబాద్ తార్నాక హాస్పిటల్ పిఓగా బదిలీ చేశారు. పరకాల డిపో మేనేజర్ గా పనిచేస్తున్న జి. రామ్ ప్రసాద్ ను మియాపూర్ బస్సు బాడీ బిల్డింగ్ యూనిట్ అసిస్టెంట్ వర్క్స్ మేనేజర్ గా బదిలీ చేయగా, మంచిర్యాల డిపో మేనేజర్ గా పనిచేస్తున్న టి. శ్రీనివాసులు ను పరకాల డిపో మేనేజర్ గా నియమించారు.

# దెందుకూరు వద్ద ఆటో ను ఢీకొన్న లారీ ప్రమాదంలో మహిళ మృతి

**చిన్న పాపతో పాటు మరో ఇరువురికి తీవ్ర గాయాలు**

**ప్రమాద బాధితులంతా ఒకే కుటుంబ సభ్యులు**

**జగ్గయ్యపేట వాసులు**

మధిర జూన్ 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో ఆర్ఓబి వద్ద శనివారం లారీ ఆటోను ఢీకొన్న సంఘటనలో ఒక మహిళ మృతిచెందగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. సరిహద్దు రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట కు చెందిన ఐదుగురు సభ్యులు గల కుటుంబం ఎర్రుపాలెం మండలం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జమలాపురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో జగ్గయ్యపేట వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన ఆర్ఓబి సమీపంలో ఆటోను లారీ అదుపుతప్పి ఢీకొన్న క్రమంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురు సభ్యులలో మూడేళ్ల పాపతో పాటు ఇరువురికి తీవ్ర, మరో ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. గ్రామస్తుల ద్వారా ప్రమాద సంఘటన సమాచారం తెలుసుకున్న మధిర రూరల్ సిఐ డి.మధు, ఎస్సై లక్ష్మీ భార్గవి సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించే చర్యలు చేపట్టారు.పరిస్థితి విషమంగా ఉన్న తాళ్లూరి



చంద్రమ్మ (45) తాళ్లూరి సునీత భవాని (40)ఇరువురిని ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మిగిలిన క్షతగాత్రులు తాళ్లూరి సంధ్య(32) డ్రైవర్ గుంజ శ్రీనివాస్ రావు(38) చిన్న పాప శ్రీజ (1)లను ప్రథమ చికిత్స నిర్వహించి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. వీరిలో సునీతా భవాని మృతి చెందినట్లు, చంద్రమ్మ పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపినట్లు సమాచారం. దైవ దర్శనానికి వెళ్లి వస్తున్న క్రమంలో జరిగిన ప్రమాదం ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది. రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఖమ్మం జిల్లాలో 3 లక్షల 55 వేల పత్తి విత్తనాల ప్యాకెట్లు అమ్మకాలకు సిద్ధం

**విత్తనాలు..ఎరువుల దుకాణాలలో**

**వ్యవసాయ..టాస్క్ ఫోర్స్ బృందం**

**సభ్యులు ఆధ్వర్యంలో**

**ఆకస్మిక తనిఖీలు**

**నకిలీ విత్తనాలు**

**విక్రయిస్తే కఠిన చర్యలు**

**ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ**

**అధికారి ధనసరి పుల్లయ్య**



ఏన్కూరు,జూన్ 06, ప్రభాత వార్త:

ఖమ్మం జిల్లాలో 3 లక్షల 55 వేల పత్తి విత్తనాలు ప్యాకెట్లు అమ్మకాలకు సిద్ధంగా ఉన్నాయని జిల్లా వ్యవసాయ శా ఖ అధికారి ధనసరి.పుల్లయ్య తెలిపారు.మండలంలోని ఏన్కూరు..తూతక్కలింగన్నపేట గ్రామాలలోని విత్తన దు కాణాలను..ఎరువుల దుకాణాలను వ్యవసాయ..పోలీస్ శాఖతో కూడిన టాస్క్ ఫోర్స్ బృందం సభ్యులతో కలిసి ధనసరి పుల్లయ్య ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ప్రతి ఫెర్టిలైజర్ దుకాణాల్లోని విత్తన నిల్వలను..బిల్లుల పుస్త కాలను..ఎరువుల వివరాలను..విత్తనాల అమ్మకపు రికార్డులు..కంపెనీల పత్రాలు..విత్తన ప్యాకెట్లపై లేబుల్స్..వ్యా పార లైసెన్స్ తదితర



పత్రాలను ఆయన తనిఖీ చేశారు.స్టాక్ వచ్చినప్పుడు తప్పని సరిగా నమోదు చేయాలని..ప్ర తిరోజు సేల్స్ వివరాలు నమోదు చేయాలని..ప్రతి షాప్ ముందు ధరల పట్టిక..స్టాకుబోర్డు ఏర్పాటు చేయాలని..ధ రలు..విత్తనాల వివరాలను తెలిపే బోర్డులను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు ఆయన సూచించారు.రైతులకు ఇచ్చే బిల్లులో విత్తన తయారీ డేట్..షీడ్ బ్రాంచ్ కోడ్ స్పష్టంగా రాయాలని..రైతుల సంతకాలు తేదీ స్పష్టంగా రాయాలని ఆయన సూచించారు.రైతులకు ఒరిజినల్ బిల్లు ఇవ్వాలని..నకిలీవిత్తనాలతో వ్యాపారులు రైతులను మో సం చేస్తే సహించేది లేదని అలాంటి డీలర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరిం చారు.ఈ సందర్భంగా ధనసరి పుల్లయ్య మాట్లాడుతూ...రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని ఫెర్టిలై జర్ దుకాణదారులకు ఆయన సూచించారు.రైతుల అవసరాలకు అనుగుణంగా విత్తనాలను..అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలిపారు. విత్తనాలు..ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు కచ్చిత ముగా రసీదులను ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు.నిబంధనలు అతిక్రమిస్తే విత్తన చట్టం1966 ప్రకారం కఠిన చ ర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.వానాకాలం సాగు ప్రారంభం అవుతున్న సందర్భంగా రైతులు విత్త నాలు కొనుగోలు విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన విత్తనాలను రైతులు కొనుగోలు చేయాలని ఆయన అన్నారు.పంట సాగు పూర్తయ్యే వరకు విత్తనరకం కొనుగోలు చేసిన రైతు పేరు..పూర్తి వివరాలతో దుకాణదారులు ఇచ్చిన రసీదులను భద్రపరుచుకోవాలని ఆయన అన్నారు.అనుమ తిలేని లూజు విత్తనాలను బయట వ్యక్తుల దగ్గర కొనుగోలు చేసి రైతులు మోసపోవద్దని ఆయ న తెలిపారు.నకిలీ విత్తనాలు పట్ల రైతుల అప్రమత్తంగా ఉండాలని..పంట దిగుబడి రాక నష్టపోయే ప్రమాదం ఉ న్నందున నకిలీ విత్తనాలు అమ్మకాలు జరిపే వారిపై వ్యవసాయ శాఖ లేదా..పోలీస్ అధికారులకు సమాచారం తెలపాలని ఆయన అన్నారు..నకిలీ విత్తనాలతో పట్టుపడ్డ వారిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేస్తామన్నారు.భూమి లో 60 నుంచి తేమ శాతం 70మి ల్లీమీటర్ల వర్షపాతం నమోదైన తర్వాతే విత్తనాలు వేయాలని..అప్పుడే మొలక శాతం బాగుంటుందని ఆయన వివరించారు.అలాగే లూజ్ విత్తనాలు..లేబుల్ లేని విత్తనాలు కొనుగోలు చేయవ ద్దని..అక్రమ విక్రయాలు కనిపిస్తే వెంటనే తమకు లేదా..పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.ము ఖ్యంగా ప్రభుత్వం



నిషేధించిన గ్లైపోసెట్ బీజీ 3 పత్తి విత్తనాలను రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయవ ద్దని ఆయన హెచ్చరించారు.గ్రామాల లో నకిలీ విత్తనాల పట్ల ప్రతి ఒక్క రైతుకు వ్యవసాయ శాఖ అధికారులు అ వగాహన కల్పించాలని ఆయన అన్నారు.దుకాణాలలో ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువ ధరలకు అమ్మిన దుకాణదారులపై శాఖ పరమైన చర్య లతో పాటు లైసెన్స్ రద్దు చేస్తామని ఆయన అన్నారు.రైతులు ఆదీకృత విత్తనడీలర్ల వ ద్దే విత్తనాలను కొనుగోలు చేయాలని..విత్తనాలను కొనుగోలు చేసిన తరువాత రైతు సంతకంతో కూడిన రసీదును తీసుకోవాలన్నారు.వాడిన విత్తనాల ఖాళీ ప్యాకెట్ ను సీజన్ పూర్తయ్యేంత వరకు భద్రపరుచుకోవాలని..విత్తనాల లో సమస్య తలెత్తినప్పుడు ఈఖాళీ ప్యా కెట్ పై ఉన్న వివరాలు ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో టా స్క్ ఫోర్స్ బృందం సభ్యులు,మండల వ్య వసాయశాఖ అధికారి నరసింహారావు,విస్తరణ అధికారులు బాలకృష్ణ,శ్రీకాంత్,భవ్య,నవ్య,లహరి,కమలాకర్,సైదులు,పాల్గొన్నారు.

# ఇండ్లు కోల్పోయిన నిర్వాస్తులకు గజాల రేటు పై పరిహారం ఇవ్వాలి

కారేపల్లి,జూన్ 6: ప్రభాతవార్త



డోర్నకల్ కొత్తగూడెం రైల్వే డబ్లింగ్ పనులలో కారేపల్లి గ్రామంలో ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు గజాల రేటు కనుగుణంగా పరిహారం చెల్లించాలని నిర్వాసిక బాధితులు సాధిక్ అలీ రాహద్ బేగం దంపతులు అన్నారు.మండల కేంద్రమైన కారేపల్లి శనివారం విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కారేపల్లి లో నివసిస్తున్నామని అన్నారు. మా వృద్ధాప్య దశలో నివసించేందుకు ఇల్లు లేదని వాపోయారు. డోర్నకల్ భద్రాచలం రోడ్డు రైలు మార్గంలో రెండవ లైన్ నిర్మించుటకు రైల్వే అధికారులు భూమిని సేకరించడం జరిగిందన్నారు. అందులో భాగంగా కారేపల్లి గ్రామంలో గల గ్రామ కంఠంలో ఉన్న 16 మంది ఇండస్థలాలను కోల్పోతున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు కారేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేసి ప్రస్తుతం మార్కెట్ ప్రకారం పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ప్రస్తుతం అధికారులు వ్యవసాయ భూమిగా పరిగణించి తక్కువ రేటును కల్పించే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపించారు. ఈ విషయమై ఇప్పటికే ఉన్నత అధికారులను కలిసి వివరించినట్లు చెప్పారు.గ్రామ సభలో ప్రకటించిన విధంగా నిర్వాసితులందరికీ పరిహారం చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు

**మాణిక్యారం ప్రధానోపాధ్యాయులు కేళోత్ కిషన్**

కారేపల్లి: జూన్ 6 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించడంతోపాటు నాణ్యమైన విద్యను సమకూర్చడమే బడిబాట లక్ష్యం అని మాణిక్యారం జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు కేళోత్ కిషన్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని మాణిక్యారంలో జడ్పీహెచ్ఎస్, ఎంపీపీ ఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు శనివారం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి, గ్రామస్తులకు ప్రభుత్వ పాఠశాలల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించడానికి తల్లిదండ్రులు, గ్రామస్తులు కృషి చేయాలన్నారు. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని, ప్రైవేటు వద్దు, ప్రభుత్వ బడి ముద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో కేళోత్ కిషన్ తో పాటు ఉపాధ్యాయులు పీ. అప్పారావు, కేఎల్ఎన్ ఆచార్యులు, కె. కృష్ణారావు, ఎంపీపీ ఎస్ హెచ్ఎం డి. రమేష్, ఏ. స్వర్ణలత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎంపీ బలరాం నాయక్ జన్మదిన వేడుకలు

కామేపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గింజల నర్సింహారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య కేక్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. పార్టీ శ్రేణులకు, అభిమానులకు స్వీట్స్ పంపిణీ చేశారు.ఎంపీ బలరాం నాయక్ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని చాటిచెప్పారు.అభివృద్ధి ప్రదాత ఎంపీ బలరాం నాయక్ అని అన్నారు.జన్మదినం సందర్భంగా బలరాం నాయక్ వారు శుభాకాంక్షలు తెలిపారు.పండుగ వాతావ రణంలో కోలాహాలంగా జరిగిన ఈ జన్మదిన వేడుకల్లో ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావుసింగ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వరికొల్లు సైదులు, మండల కాంగ్రెస్ నాయకులు దేవుండ్ల రామకృష్ణ, బత్తుల ఉపేందర్, బత్తుల నాగరాజు, పాత లింగాల సర్పంచ్ కిన్నెర సుజాత నాగన్న, సైదులు, చాందు, పటాన్ చాంద్, రమేష్, ఉప సర్పంచ్ గోపి, సంపత్, శశి, కృష్ణ,కొత్త లింగాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీను, వెంకట్, బ్రహ్మం,నాగేశ్వరరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ముందు ఐక్య రైతు సంఘం ధర్నా




**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 6:**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ (ఏఐయుకేఎస్) అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు జాటోతు కృష్ణ, రాష్ట్ర నాయకులు బానోతు ధర్మ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ ఉపసంఘం 14 రకాల ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంచడానికి నిర్ణయం తీసుకుందని అన్నారు. 12 సంవత్సరాల క్రితం అధికారంలోకి రాకముందు స్వామినాథన్ కమిటీ సిఫారసులను అనుసరించి సమగ్ర వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుల ప్రాతిపదికన, కనీస మద్దతు ధరలను నిర్ణయిస్తామని కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసింది. కానీ ఇప్పటివరకు అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. దేశ రైతాంగం యావత్తు ఆందోళనకు పూనుకున్నా కేంద్ర ప్రభుత్వం మోనం వహిస్తుందని అన్నారు. విత్తనాలు, రసాయన ఎరువులు, పురుగుమందులు, కూలీల వేతనాలు, డీజిల్, విద్యుత్ ఉత్పత్తి ధరలు ఆకాశానికి అంటుతున్నా వీటిని పరిగణలోకి తీసుకోకపోవడం శోచనీయకరమని అన్నారు. రైతాంగం పండించిన పంటను మార్కెట్లకు తీసుకెళ్తే మద్దతు ధర లభించక, తక్కువ ధరలకే దళారీలకు అమ్ముకోవాల్సి వస్తుందని అన్నారు. వరి, మొక్కజొన్న, పత్తి, కంది వంటి పంటల కొనుగోళ్ల కోసం సీజన్ కు ముందుగా కేంద్రాలను ఏర్పాటు చేయడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఇప్పటికైనా రైతుల సమస్యలను పరిష్కారం చేసేందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు లింగాల వీరభద్రం, జాటోతు నరసింహ, వెంకటేశ్వర్లు, తాటి నరసింహారావు, కృష్ణయ్య, సతీష్, బోజ్యా, కోటియా, పద్మావతి, విజయలక్ష్మి, రామనాథం, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాకర్లలో మాస్టర్ ఈకే హోమియో వైద్య శిబిరం



**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 6:**
మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో మాస్టర్ ఈకే శతాబ్ది సందర్భంగా మాస్టర్ ఈకే ఆధ్యాత్మిక సేవా సంస్థ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత హోమియో వైద్య సేవా శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న సుమారు 130 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి, హోమియో మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ మందులను రోగులకు వ్యాధి నియంత్రణలోకి వచ్చేవరకు ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా హోమియో డాక్టర్స్ రాధాకృష్ణమూర్తి, రవికాంత్ లు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక యుగంలో, మారిన ఆహారపు అలవాట్లు అనేక రకాల ఆనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా మారాయని అన్నారు. ఆహారపు అలవాట్లు మార్చుకోవడంతోపాటు హోమియో వైద్యం తీసుకోవడం వలన ఆరోగ్యంతో పాటు ఇతర ఆనారోగ్య సమస్యలు దరిచేరే అవకాశం ఉండదని తెలిపారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారైనా నిర్భయంగా హోమియో మందులను వాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాదరేంద్రబాబు, శ్రీనివాసరెడ్డి, పిఎస్ఎస్ మూర్తి, శ్రీధరరావు, ధనలక్ష్మి, కోటేశ్వరరావు, కరుణ, వీరమల్లు, శ్రీమన్నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత ప్రధాన లక్ష్యం

**- పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు**



**కొత్తగూడెం క్రైమ్, జూన్ 6 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగభూపాలెం, పాత అంజనాపురం, కొత్త అంజనాపురం, కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 4 ఇంక్లైన్, 3 ఇంక్లైన్, ప్రశాంతినగర్, జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుండెపూడి, ఏదుల్ల బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో గల సింగిరెడ్డిపల్లి, పాత రెడ్డిపాలెం మరియు మణుగూరు మునిసిపాలిటీ, భద్రాచలం గ్రామపంచాయతీలలో గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలకు మహిళల భద్రత, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు, మహిళలకు సంబంధించిన చట్టాలు మరియు సెక్షన్లు, మహిళల సంక్షేమ పథకాలు, పోక్సో చట్టం, షీ బాక్స్ వినియోగం, టి సేఫ్ వినియోగం, షీ టీమ్స్, భరోసా సెంటర్లో పాత్ర, బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలు పట్ల, రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించడం జరిగింది. అత్యవసర పరిస్థితిలలో చేయవలసిన టోల్ ఫ్రీ నెంబర్లు మహిళా భద్రత విభాగం హెల్ప్ లైన్ నెంబర్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, అత్యవసర సేవల నెంబర్ 112 లపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, అంగన్వాడి ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# హెల్త్ సెంటర్లను సందర్శించిన అధికారులు...

**- సిబ్బంది సమయపాలన పాటించాలి...**

**- జిల్లా శిశు ఆరోగ్య, రోగనిరోధక టీకాల అధికారి డాక్టర్ ప్రతాప్**

**కొత్తగూడెం టౌన్, జూన్ 6 ప్రభాతవార్త:**
జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు, జిల్లాలో సాధారణ టీకా కార్యక్రమాల నాణ్యత, సేవల అందుబాటు, వ్యాక్సిన్ నిర్వహణను పర్యవేక్షించేందుకు జిల్లా శిశు ఆరోగ్య, రోగనిరోధక టీకాల అధికారి డాక్టర్ ప్రతాప్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జి. నాగభూషణంతో కలిసి కొత్తగూడెం యూఎఫ్డబ్ల్యూసి, రామవరం యూపీహెచ్సీ పరిధిలోని 14వ వార్డు, పంజాబ్ గడ్డ అంగన్వాడీ కేంద్రం, పెనగడప పీహెచ్సీ పరిధిలోని బేరియం తండా టీకా కేంద్రాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు.



తనిఖీలలో భాగంగా కొత్తగూడెం యూఎఫ్డబ్ల్యూసీ లో ముగ్గురు ఏఎన్ఎం లు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. దీంతో సాధారణ టీకా కార్యక్రమాల నిర్వహణపై ప్రతికూల ప్రభావం పడినట్లు గమనించారు. అలాగే హెచ్పీవీ టీకా కార్యక్రమాలు నిర్వహించబడటం లేదని గుర్తించారు. రామవరం యూపీహెచ్సీ లో హెచ్పీవీ టీకా కార్యక్రమాలు నిర్వహించకపోవడం, ఏఎన్ఎంలు సరైన డ్యూ లిస్టులు నిర్వహించకపోవడం వల్ల సున్నా నమోదు సెషన్లు నమోదవుతున్నట్లు గుర్తించారు. అవసరానికి మించిన వ్యాక్సిన్లు సెషన్ ప్రాంతాలకు తీసుకెళ్లడం వల్ల వ్యాక్సిన్ నాణ్యతపై ప్రభావం పడే అవకాశం ఉందని సూచించారు. ఒక్క లబ్ధిదారుని కోసం కొత్త వ్యాక్సిన్ వైల్స్ తెరవడం, సబ్‌సెంటర్ల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల వ్యాక్సిన్ వృథా అవుతున్నట్లు గుర్తించారు. పెనగడప పిహెచ్సీ పరిధిలోని బేరియం తండా టీకా కేంద్రంలో మొదటి ఏఎన్ఎం వ్యక్తిగత కారణాలతో సెలవులో ఉన్నట్లు గుర్తించారు. డ్యూ లిస్టులను నిర్దేశిత రిజిస్టర్లలో కాకుండా నోట్‌బుక్స్‌లో నిర్వహిస్తున్నట్లు గమనించి, శాఖ మార్గదర్శకాల ప్రకారం నిర్దేశిత రికార్డులు మరియు రిజిస్టర్లలోనే నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత సిబ్బందికి వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని, టీకా కార్యక్రమాలు, వ్యాక్సినేషన్, వ్యాక్సిన్ నిల్వ మరియు నిర్వహణ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య సంస్థలు టీకా కార్యక్రమాల నాణ్యతను మెరుగుపరచడంతో పాటు వ్యాక్సిన్ వృథాను నివారించి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఈనెల 20న జాతీయ లోక్ అదాలత్

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత**

**కొత్తగూడెం లీగల్, జూన్ 6 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల మేరకు ఈ నెల 20న శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.ప్రేమలత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కక్షి దారులు తమ పెండింగ్ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక అద్భుతమైన అవకాశమని పేర్కొన్నారు. రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, మోటార్ వాహన ప్రమాద నష్టపరిహార కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, ఆస్తి పంపకాల వివాదాలు, అద్దె వివాదాలు మరియు ఇతర సివిల్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఇ చలాన్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, టెలిఫోన్ కేసులు, మనోవర్తి కేసులు, కొట్టుకున్న కేసులు, బ్యాంకు కేసులు, మొదలైన కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే పని లేకుండా తక్షణమే తుది తీర్పు లభిస్తుందని తెలిపారు. ఇక్కడ గెలుపోటములు ఉండవని, ఇరుపక్షాల అంగీకారంతోనే నిర్ణయం జరుగుతుందని అన్నారు. దీనిపై మళ్లీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని తెలిపారు. జిల్లాలోని కక్షి దారులు, ప్రతివాదులు తమ న్యాయవాదుల ద్వారా లేదా నేరుగా సంబంధిత కోర్టులలో సంప్రదించి తమ కేసులను లోక్ అదాలత్ జాబితాలో చేర్చుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కోర్టుల చుట్టూ తిరిగే శ్రమను, ఖర్చును తగ్గించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోరారు.

# కోటెమ్మ అమ్మవారి వార్షికోత్సవాల్లో మిన్నంటిన భక్తిభావం..

**- వైభవంగా జలబిందెల ఊరేగింపు, జాలాభిషేకం**

**ములకలపల్లి జూన్ ప్రభాతవార్త :**



ములకలపల్లి మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ కోటెమ్మ అమ్మవారి 20వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం గ్రామ పరిధిలో ఆధ్యాత్మిక వాతావరణం మిన్నంటింది. ఉదయం 8 గంటలకే నర్సాపురం గ్రామ మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి, భక్తిశ్రద్ధలతో జల బిందెలను నెత్తిన పెట్టుకుని కాలినడకన ఆలయానికి బయలుదేరారు. మంగళ వాయిద్యాలు, మేళతాళాల హోరు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఈ ఊరేగింపు గ్రామం నుండి గుడి వరకు అత్యంత కోలాహలంగా సాగింది. గ్రామం నుండి కాలినడకన తెచ్చిన పవిత్ర జలాలతో కోటెమ్మ అమ్మవారికి భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో జాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి విశేష అర్చనలు, ధూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు జరిపారు.ఈ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని నర్సాపురం గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. అమ్మవారి కృపకు పాత్రులైన భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. ఉత్సవాల నేపథ్యంలో నర్సాపురం గ్రామంలో పండుగ శోభ సంతరించుకుంది.



# 10న జరిగే కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, జూన్ 6 ప్రభాతవార్త:**

కౌన్సిల్ సమావేశాల్లో ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ సిపిఐ పక్ష కార్పొరేటర్ల సమావేశం కొత్తగూడెం శాసనసభ సభ్యుల వారి కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సిపిఐ పక్ష కార్పొరేటర్లు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పౌర సేవలు అందించాలని సూచించారు. రాబోయే కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన విధానాలపై దిశానిర్దేశం చేస్తూ, ప్రజాసమస్యల పరిష్కారానికి కార్పొరేటర్లు ముందుండాలన్నారు. పట్టణంలోని ప్రతి వార్డు పరిధిలో నెలకొన్న డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాల వంటి సమస్యలను గుర్తించి వాటి తక్షణ



పరిష్కారానికి మున్సిపల్ అధికారులతో కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల వల్ల సామాన్యులపై భారం పడుతోందని, నిత్యావసర వస్తువుల అధిక ధరలకు నిరసనగా ఈనెల 10వ తేదీన చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని కార్పొరేటర్లు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన వివరించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్లు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ అభ్యర్థులకు సర్టిఫికెట్ల ప్రధానం...

**- జిఎం(పర్సనల్) జి.వి.కిరణ్ కుమార్**

**కొత్తగూడెం, జూన్ 6 ప్రభాతవార్త:** సింగరేణి సేవా సమితి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో 202526 సంవత్సరంలో 6 నెలల పాటు ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ శిక్షణ పొందిన 52 మంది అభ్యర్థులకు శనివారం సాయంత్రం సింగరేణి ఉన్నత పాటశాలలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణి సంస్థ సామాజిక భాధ్యతగా సింగరేణి గృహీణులతో పాటు పరిసర ప్రాంత నిరుద్యోగ మహిళలు కూడా ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో కంపెనీ వ్యాప్తంగా సింగరేణి సేవా సమితి ద్వారా ఎన్నో వృత్తి విద్యాకోర్స్ లను నిర్వహిస్తున్నది అని, అందులో భాగముగా 202526 సంవత్సరంలో 6 నెలల పాటు సింగరేణి ఉన్నత పాటశాలలో



ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ శిక్షణ పొంది పరీక్షలలో ఉత్తీర్ణులైన 52 మంది అభ్యర్థులకు ఈ రోజు సర్టిఫికెట్లను కూడా అందిస్తున్నామని, సింగరేణి సంస్థ ఇప్పటి వరకు 13 బ్యాచ్ లకు ఉచితముగా ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ శిక్షణ అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) బి.శివ కేశవ రావు, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, సేవ సెక్రటరీ బి.మాధవీ స్వర్ణలత, శిక్షణాధ్యాపకులు ఏ.ఇందిర, జి.కళ్యాణి మరియు శిక్షణ పొందిన అభ్యర్థులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**రుద్రంపూర్, జూన్ 6 ప్రభాతవార్త:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, అదేవిధంగా 12 సంవత్సరాలుగా వికసిత్ భారత్ సుపరిపాలన అందిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు సొప్పరి క్రాంతి ఆధ్వర్యంలో గౌతంపూర్ లో మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పొన్నగంటి రాజు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మొక్కలు నాటడం వలన వర్షాలు సమయానికి కురుస్తాయని దానివల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుంది అని , రైతు బాగుంటే దేశం బాగుంటుంది అని, ప్రధానమంత్రి



పిలుపుమేరకు ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నాటాలని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో మహిళ మండల అధ్యక్షురాలు స్వప్న, మండల ప్రధాన కార్యదర్శి రతన్ లాల్, గౌతంపూర్ వార్డ్ మెంబర్స్ గుత్తుల తరుణ్, ప్రియాంక, యువ మోర్చా నాయకులు మహేష్ ,అనిల్, పాల్గొన్నారు.

# నామా వినోద్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కొత్తగూడెం టౌన్, జూన్ 6 ప్రభాతవార్త:**

నామా వినోద్‌పై దాడి చేసినవారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు చేసిన ప్రయత్నాన్ని అడ్డుకోవడంతోనే కక్ష కట్టి ఈ దాడికి పాల్పడ్డారని కొత్తగూడెం కార్పొరేషన్ సిపిఐ పక్ష మహిళా ప్రతినిధి పద్మ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక శేషగిరిభవన్లో ఆమె మాట్లాడారు. పాల్వంచ సీతారాంపట్నం 35వ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ స్థలాన్ని ప్రజల ఉపయోగార్థం ప్రీప్రైమరీ హెల్త్ సెంటర్, అంగన్వాడీ సెంటర్, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించాలని ప్రజల తరఫున తాము అధికారులను కోరామని ఆమె తెలిపారు. ప్రజా అవసరాల నిమిత్తం స్థానిక తహసీల్దార్ ఈ భూమిని అధికారికంగా సర్వే కూడా చేశారని ఆమె గుర్తుచేశారు. అయితే ఈ విషయాన్ని జీర్ణించుకోలేక, ఎలాగైనా భూమిని కబ్జా చేయాలనే దురుద్దేశంతోనే 35వ డివిజన్ కార్పొరేటర్ భర్త నామా వినోద్‌పై కొందరు



భూకబ్జాదారులు అత్యంత అమానుషంగా దాడి చేశారని ఆమె మండిపడ్డారు. సమాజంలో ఇలాంటి అరాచక శక్తుల ఆగడాలను ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ దాడి ఘటనపై పోలీస్ ఉన్నతాధికారులు అత్యంత కఠినంగా వ్యవహరించి, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. సమావేశంలో నామా కీర్తి, పగడాల ఆకాంక్ష, నూనావత్ శ్యామల, మద్దాల హరిత, యూసుఫ్, బండి నర్సింహా, బోయిన విజయ్, పొలమూరు ధనలక్ష్మి ృ, గుర్రం వెంకటేశ్వర్ రావు, సింధు తపస్వి తదితరులు పాల్గొన్నారు.

# భక్తితో దర్శనం.. సేవతో అన్నదానం ..

**- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముదిగొండ శ్రీనివాసరావు**

**ములకలపల్లి, జూన్ 6 (ప్రభాతవార్త):** మండలంలోని నర్సాపురం గ్రామంలో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ కోటెమ్మ అమ్మవారి 20వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముదిగొండ శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు విచ్చేసే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహాయంగా 25 కిలోల బియ్యాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కోటెమ్మ తల్లి వార్షికోత్సవాలు ఘనంగా జరగడం ఆనందంగా ఉందని, భక్తుల సేవలో భాగంగా అన్నదాన కార్యక్రమానికి సహకరించడం సంతోషంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముదిగొండ శ్రీనివాసరావు ఆలయానికి చేరుకోగానే కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించి, ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొప్పుల మోహన్‌రావు, కొరంపల్లి చెన్నారావు, గుంట్రు సాయిరాం, మరీదు సురేష్, సురబి రాజేష్, రాంబాబు, బషీర్ తదితరులు పాల్గొన్నారు.






# సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించండి

**- లేదంటే ఉద్యమం తప్పదు : ఎఐటియుసి**

**కొత్తగూడెం టౌన్, జూన్ 6 ప్రభాతవార్త:**



కార్మిక వ్యతిరేక విధానాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలు, యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలపై భవిష్యత్ పోరాటాలు, ఉద్యమాల రూపకల్పనపై రెండు రోజులపాటు సుదీర్ఘ చర్చలు జరుగుతాయని ఎఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య తెలిపారు. సెంట్రల్ కౌన్సిల్ సమావేశం ఈ నెల 7, 8 తేదీలలో కొత్తగూడెంలోని ఆర్‌సీఓఏ క్లబ్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు, ఈ కౌన్సిల్ సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరుకానున్న కొత్తగూడెం శాసనసభ్యులు,ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు, అదేవిధంగా సమావేశాలకు సింగరేణి పరిధిలోని ఆరు జిల్లాల నుంచి సుమారు 151 మంది యూనియన్ ప్రతినిధులు, నాయకులు హాజరుకానున్నారు. సమావేశంలో సింగరేణి సంస్థ ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణ, కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, యాజమాన్యం మరియు ప్రభుత్వాల విధానాలపై విస్తృత స్థాయిలో చర్చలు జరగనున్నాయని ఆయన వెల్లడించారు. సంస్థ మనుగడ, అభివృద్ధి కోసం కొత్త ప్రాజెక్టుల ఏర్పాటు, బొగ్గు ఉత్పత్తి పెంపు, సంస్థ ప్రైవేటీకరణ ప్రయత్నాలకు వ్యతిరేకంగా చేపట్టాల్సిన పోరాటాలపై కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. అలాగే కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రతి రెండు నెలలకు ఒకసారి డైరెక్టర్ స్థాయి, ప్రతి మూడు నెలలకు ఒకసారి సీఎండీ స్థాయి నిర్మాణాత్మక సమావేశాలు గుర్తింపు సంఘం తో నిర్వహించేలా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించనున్నట్లు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న 11వ క్యాడర్ స్కీమ్ అమలు, వారసత్వ ఉద్యోగాల పునరుద్ధరణ, ప్రతి నెలా మెడికల్ బోర్డు సమావేశాల నిర్వహణ, మారుపేర్ల సమస్య పరిష్కారం, పర్క్స్‌పై విధిస్తున్న ఆదాయపు పన్ను భారం తొలగింపు, ప్రతి కార్మికునికి 200 గజాల ఇంటి స్థలం కేటాయింపు, రూ.30 లక్షల వడ్డీలేని గృహ రుణం మంజూరు వంటి అంశాలు కూడా ప్రధానంగా చర్చకు రానున్నాయి. అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా మైన్స్, డిపార్ట్‌మెంట్లలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, జెన్‌కో నుంచి రావాల్సిన రూ.53 వేల కోట్ల బకాయిలను తక్షణమే వసూలు చేయాలని సమావేశం డిమాండ్ చేయనుంది. ఈ నెల 8వ తేదీ సాయంత్రం 4 గంటలకు సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట పునఃప్రారంభించే మనుబోతుల కొమరయ్య కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.

# సివిల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**రుద్రంపూర్, జూన్ 6 ప్రభాతవార్త:** రుద్రంపూర్ ఫిల్టర్ బెడ్లో ఐఎన్టీయూసీ ఫిట్ మీటింగ్ ఫిట్ సెక్రటరీ మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ . రజాక్ మాట్లాడుతూ.. రుద్రంపూర్ ఫిల్టర్ బెడ్ నందు 75 హెచ్పి మోటార్ ఒకటి అదనంగా ఏర్పాటు చేయాలని కోరారు. రుద్రంపూర్ ఫిల్టర్ బెడ్ మెయిన్ గేటు హైవే కి ఎదురుగా ఉండటం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని, పంప్ హౌస్ దగ్గర చిన్నగేటు ఏర్పాటు చేయాలని కోరారు. ఫిల్టర్ బెడ్ నందు ఓసి పంపు షెడ్ లో లైటింగ్ ఏర్పాటు చేయాలని ఈ సమస్యలు పరిష్కారం కోసం అధికారులతో మాటలాడి సకాలంలో అన్ని సమస్యలు పూర్తి చేసాము అని అన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ఎదుట నిట్ విద్యార్థుల నిరసన



**మధిర, జూన్ 6 ప్రభాతవార్త:**

నిట్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, విద్యార్థుల భవిష్యత్తును అయోమయంలోకి నెట్టివేసిందని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్. నాగేశ్వరరావు విమర్శించారు. పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిట్ విద్యార్థుల నిరసన కార్యక్రమానికి సంఘీభావం ప్రకటించిన ఆయన విద్యార్థుల డిమాండ్లకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, దేశంలో అత్యున్నత విద్యాసంస్థలుగా పేరొందిన నిట్‌లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర విద్యాశాఖ నిరక్ష ్యంగా వ్యవహరిస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని పేర్కొన్నారు. మరో రెండు రోజుల పాటు విద్యార్థులతో కలిసి సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని, విద్యార్థుల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బట్ట సాయి గణేష్, కొత్త పవన్, పుష్పరాజు, బొడ్డు సురేష్ ,కిలారి శ్రీలత, నర్పనేని అఖిల్, గద్దల కిరణ్ పాల్గొన్నారు.

# మధిర




# రూ.50 లక్షలతో వైకుంఠ ధామానికి చైర్ పర్సన్ భూమి పూజ

## - విలీన గ్రామాల అభివృద్ధికి కోట్ల నిధులతో పనులు



**మధిర జూన్ 6 ప్రభాతవార్త:**

మధిర మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామంలో ఉన్న అంబర్పేటలో రూ.50 లక్షల అంచనాతో నూతనంగా చేపట్టనున్న వైకుంఠధామం ఇతర అభివృద్ధి పనులకు శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మధిర నియోజకవర్గం రాష్ట్రంలోనే అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలుగా ఉన్న అంబారుపేట జిలుగుమాడు మడుపల్లి ఇల్లందులపాడు గ్రామాల పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన రహదారుల విస్తరణ శాశ్వత అభివృద్ధి పనుల విషయమై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని అన్నారు. ప్రత్యేకించి నియోజకవర్గ కేంద్రంగా ఉన్న మున్సిపాలిటీ ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక నిధులతో పాటు వివిధ శాఖల నుండి కోట్లాది రూపాయలతో పట్టణంలో అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం చేస్తున్న కృషి ఫలాలు రాబోయే తరాలు ప్రశాంతమైన ఆరోగ్యకరమైన వాతావరణంలో నివసించేందుకు వీలుగా మధిర పట్టణం మారనున్నదని కొనియాడారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం పట్ల గ్రామ ప్రజలు డిప్యూటీ సీఎంకు మున్సిపల్ పాలకవర్గానికి అధికారులకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ బెనెడిక్ట్ ఇస్రాయిల్ పాల్ 3వ వార్డు కౌన్సిలర్ బెజ్జం రాజు, రమణ నాయక్ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మిరియాల రమణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్, దోర్నాల రవి, గ్రామానికి చెందిన కర్నాటి శ్రీను,నాగబోయిన రామారావు, పోతినేనికృష్ణ, ఇంటిచంద్రమోళి, బత్తినేని రామకృష్ణ పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎడ్లపల్లి నాగయ్య మృతి

## - కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తుల నివాళి

**మధిర జూన్ 6 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడ్లపల్లి నాగయ్య (85)శనివారం మృతి చెందారు. కమ్యూనిస్టులకు అడ్డాగా ఉన్న మధిర నియోజకవర్గంలో పాతతరం కాంగ్రెస్ పార్టీ నాయకులలో ఎడ్లపల్లి నాగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులుగా ఈ ప్రాంతంలో పనిచేశారు. నియోజకవర్గంలో సుదీర్ఘకాలం తర్వాత యువనేతగా మధిరకు ప్రాతినిధ్యం వహించిన ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గెలుపుకు గ్రామంలో తన వంతు పాత్ర నిర్వహించిన వారిలో ఒకరిగా ఉన్నారు. ఈయన మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు రాజకీయాలకతీతంగా ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు తదితరులు మాట్లాడుతూ సీనియర్ నాయకులు గా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని నాగయ్య మృతి పార్టీకి తీరని లోటని, నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# ఎస్.ఐ.ఆర్ పారదర్శకంగా నిష్పాక్షికంగా నిర్వహించాలి

## - బిఎల్ఓ ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలన చేయాలి

## - జాలిముడి గ్రామంలో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మధిర జూన్ 6 ప్రభాతవార్త:**

ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఉండేలా క్షేత్రస్థాయిలో బిఎల్వోలు పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ఆదేశించారు. మధిర మండలం జాలిమూడి గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఆర్ఐ) మ్యాపింగ్ ప్రక్రియను ఆయన శనివారం ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. ఈ క్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని అన్నారు. సరైన ఓటరు జాబితా బలమైన ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని అన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పనిచేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పోరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నా రన్నారు. డబుల్ ఓట్లు, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష ్యం, ఎన్నికల సిబ్బంది విధులు, పౌరుల భాగస్వామ్యం, ఓటర్ల జాబితాలో అర్హత ఉన్న వారి పేర్ల నమోదు, అనర్హుల పేర్లు తొలగింపు మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై అవగాహన పెంచడం ద్వారా ప్రతి అర్హత గల పౌరుడు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావడానికి సహకరించాలని అధికారులు కృషి చేయాలన్నారు.ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ప్రతి బీఎల్వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు, ఆరే భాను ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి

## - ప్రత్యేక అధికారి తాతారావు

**పినపాక,ప్రభాతవార్త,జూన్ 06:** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రత్యేక అధికారి ఏ డి ఏ తాతారావు ఎంపీఓ శ్రీనివాసరావు మండల ప్రజలను కోరారు.మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ ఈసం భవతి అధ్యక్షతన శనివారం గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీఓ శ్రీనివాసరావు,మండల ప్రత్యేక అధికారి తాతారావు పాల్గొన్నారు. సమావేశంలో వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షి ంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత, మొక్కల పెంపకం, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో గ్రామస్థులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై గ్రామసభలో చర్చించారు.అనంతరం నూతన ఎంపీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో సెక్రెటరీ ప్రశాంతి,వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.



# "మహాతీ కవిశ్రీ" బిరుదు అందుకోనున్న శ్యామల లింగారెడ్డి

## - హర్షం వ్యక్తం చేస్తున్న సాహితీవేత్తలు

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 06:**

అయన మడమ తిప్పని ఉక్కు సంకల్పమే విశిష్టమైన సాహితి "కవిశ్రీ" బిరుదు అవార్డు వైపు నడిపించింది.సాహిత్యంలో తనదైన ప్రత్యేకతను చాటుకుంటూ, ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొండికుంట గ్రామానికి చెందిన శ్యామల లింగారెడ్డిని సాహితీ "కవిశ్రీ "విశిష్ట బిరుదును అందుకోనున్నారు. మొండికుంట గ్రామానికి చెందిన శ్యామల లింగారెడ్డి హైస్కూల్ చదువుల నుండే కవిత్వ పై ప్రతిభ కనబరుస్తూ సాధారణ పదాలకు భిన్నంగా, మనసును రంజింపజేసే మరియు ఆలోచింపజేసే సృజనాత్మక సాహిత్య ప్రక్రియను కవిత్వం రాసే వారు.సమాజంలోని మార్పులు,అనుభవాలు, ఆవేదనలు,ఆర్తిని అక్షర రూపంలో వ్యక్తం చేసే కవిత్వం లింగారెడ్డి కలం నుండి జాలువారిన ఆణిముత్యాలు ఎన్నో ఎన్నెన్నో ఉన్నాయి.ఆయన కవితలు ఎన్నో రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపికయ్యాయి వారి ప్రతిభకు



నేషనల్ "మహతి సాహితి కవి సంగమం"సంస్థ తెలంగాణ నుండి మొండికుంట గ్రామానికి చెందిన శ్యామల లింగారెడ్డి ని" మహతీ కవిశ్రీ " బిరుదుకు ఎంపిక చేసింది ఈ బిరుదును ఈనెల 21న హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రధానం(అంకితం) చేయనున్నారు."కవిశ్రీ " బిరుదు అవార్డు అందుకోబోతున్న శ్యామల లింగారెడ్డిని అనేకమంది సాహితీవేత్తలు, స్థానికులు అభినందనల వర్షం కురిపిస్తున్నారు.

# జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి...

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**



**కొత్తగూడెం, జూన్ 6 ప్రభాతవార్త:**
మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను అదేశించారు. శనివారం వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కలిసి కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల నుంచి తూకం వేసిన వడ్లు వెనువెంటనే లారీల్లో మిల్లులు, గోదాములకు తరలించాలన్నారు. రెండు మూడు రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యే విధంగా చూడాలని సూచించారు. జిల్లాల్లోని అన్ని బస్సులు ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని సూచించారు. మహిళలకు మార్గమధ్యలో భోజనాలు, తాగు నీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, డి సి ఓ ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై అధికారి త్రినాథ్ బాబు, ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ సూపరింటెంట్ వెంకటరమణ, విద్యా శాఖ ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంధర్భముగా ర్యాలీ నిర్వహణ



**కొత్తగూడెం, జూన్ 6 ప్రభాతవార్త:**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబి) ప్రాంతీయ కార్యాలయం, కొత్తగూడెం ఆధ్వర్యంలో శనివారం పర్యావరణ పరిరక్షణలో భాగముగా సింగరేణి మహిళా జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ, క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్ధినీ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరూ విరివగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్ధినీ విధ్యార్థులతో మరియు జూనియర్ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయ పర్యావరణ సహాయ ఇంజనీర్ అజయ్ కుమార్, సింగరేణి కార్పొరేట్ ఎన్విరాన్‌మెంట్ విభాగం జనరల్ మేనేజర్ సైదులు, సి. హెచ్. శ్రీనివాస్(ఎస్ఓఎం), పి. రవి కిరణ్ (అడిషనల్ మేనేజర్), మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శారద, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, సింగరేణి ఉన్నత పాఠశాల పర్యావరణ సమన్వయకర్త వనిత, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం




**లక్ష్మీ మ్రదేవిపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**
సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ ఏఐయూకేఎస్ అలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం లక్ష్మీ మ్రదేవిపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ. అఖిలభారత ఐక్య రైతు సంఘం కొత్తగూడెం డివిజన్ ఉపాధ్యక్షులు బైరి వెంకన్నలు మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ ఉపసంఘం (సిసిఈపి) 14 రకాల ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలు (యంఎసిపి) 202627 సం.లనకు పెంచడానికి నిర్ణయం తీసుకుంది. 12 సంవత్సరాల క్రితం అధికారంలోకి రాకపూర్వం స్వామినాథన్ కమిటీ సిఫారసులను అనుసరించి సమగ్ర వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుల ప్రాతిపదికన కనీస మద్దతు ధరలను నిర్ణయిస్తామని కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసింది. కానీ ఏనాడు ఆ ఊసుకే పోలేదు. దేశ రైతాంగం యావత్తు రోడ్డుపైకెక్కి ఆందోళనకు పూనుకున్నా కేంద్ర ప్రభుత్వం మోనం వహిస్తూ వస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా రైతు సమస్యలు పరిష్కారం చేసే విధంగా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కార్యదర్శి పెద్ద బోయిన సతీష్. టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు వై గోపాలరావు, నాయకులు ఎం రాజశేఖర్, శ్రీను, చోటు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా కార్పొరేషన్‌ను అభివృద్ధి చేసుకుందాం

- ప్రాధాన్యతా క్రమంలోనే అభివృద్ధి పనులు కేటాయించాలి
- త్రాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి
- పట్టణ సమగ్ర శ్రేయస్సు కోసం కట్టుబడి ఉంటా
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, జూన్ 6 ప్రభాతవార్త:**
ప్రణాళికాబద్ధంగా కార్పొరేషన్‌ను అభివృద్ధి చేసుకోవాలని, ప్రతి డివిజన్‌లోనూ ప్రజల అవసరాలను గుర్తించి ముందుకు సాగాలని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ కౌన్సిల్ సమావేశం మేయర్ మూడ్ గణేష్ అధ్యక్షతన శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశానికి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. నగర పరిధిలో ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ప్రజాప్రతినిధులను ఆదేశించారు. ప్రధానంగా ఎండకాలం దృష్ట్యా త్రాగునీటి సమస్య పరిస్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య తీవ్రంగా వున్నచోట ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్యాన ఏర్పాట్లు చేయాలనీ, ప్రజల కనీస మౌలిక సదుపాయాల కల్పనకు పాలకవర్గం నిరంతరం కృషి చేయాలనీ సూచించారు. పతాకంకు సంబంధించి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, పనులు పూర్తయితే కార్పొరేషన్లో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం లభిస్తుందన్నారు. ప్రస్తుతం కార్పొరేషన్లో సిబ్బంది కొరత వేధిస్తోందని, త్వరలోనే ఉన్నతాధికారులతో మాట్లాడి అదనపు సిబ్బందిని పెంచేలా చూస్తామన్నారు. విద్యుత్, పారిశుద్ధం, అంతర్గత రోడ్లు, మురుగు కాలువల డ్రైన్లు తదితర దీర్ఘకాలిక సమస్యల పరిస్కారంపై తాము ఇప్పటికే ప్రేత్యేక ద్రుష్టి సారించామని స్పష్టం చేశారు. ఎలాంటి సమస్యలు లేని ఆదర్శ కార్పొరేషన్ గా కొత్తగూడెం కార్పొరేషన్ ను తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, కార్పొరేషన్ అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి వున్నానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# మీసేవ దరఖాస్తుల పరిశీలన పూర్తిగా ఆన్‌లైన్‌లోనే...

**- అవగాహన కల్పించిన ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు**

**కొత్తగూడెం, జూన్ 6 ప్రభాతవార్త:**



మీసేవ ద్వారా అందిస్తున్న వివిధ ధృవపత్రాల జారీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ విధానాలపై ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు అవగాహన కల్పించారు. చంద్రుగొండ తహసీల్దార్ జగదీశ్వర ప్రసాద్, అన్నపురెడ్డిపల్లి తహసీల్దార్ స్వర్ణ ఆధ్వర్యంలో ఆయా మండలాల జీపీఓలు, ఆర్ఐలు, మీసేవ వీఎల్ఈలు, సెక్షన్ అధికారులతో సమావేశం నిర్వహించి మీసేవ దరఖాస్తుల పరిశీలన, ధృవపత్రాల జారీ ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా సైదేశ్వరరావు మాట్లాడుతూ... మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకునే ఆదాయ, కుల, నివాస, కుటుంబ సభ్యుల ధృవపత్రాలు, ఈబీసీ, ఓబీసీ తదితర సేవల దరఖాస్తుల పరిశీలన పూర్తిగా ఆన్‌లైన్‌లోనే నిర్వహించబడుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు అప్లోడ్ చేసిన పత్రాలను మాత్రమే జీపీఓలు, ఆర్ఐలు పరిశీలించి అర్హత మేరకు ఆమోదం లేదా తిరస్కరణ నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. భౌతిక పత్రాలను స్వీకరించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన జీపీఓస్ అండ్ ఎంఆర్ఐస్ వెరిఫికేషన్ మొబైల్ అప్లికేషన్ వినియోగంపై అధికారులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. యాప్ ద్వారా దరఖాస్తుల పరిశీలనను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించవచ్చని వివరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. మీసేవ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించిన రుసుములను మాత్రమే వసూలు చేయాలని, అదనపు రుసుములు వసూలు చేయరాదని తెలిపారు. దరఖాస్తుల నమోదు సమయంలో వివరాలు సక్రమంగా నమోదు చేయాలని, డేటా ఎంట్రీలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ధృవపత్రాల జారీ అనంతరం సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. మీసేవ సేవలకు సంబంధించిన సాంకేతిక లేదా పరిపాలనా సమస్యలు ఎదురైనప్పుడు మండల స్థాయి జీపీఓ, ఆర్ఐ లేదా తహసీల్దార్‌ను సంప్రదించాలని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు, మీసేవ కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల జీపీఓలు, ఆర్ఐలు, మీసేవ వీఎల్ఈలు, సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# బీఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్‌గా మొగిలిపాక

**- మరోసారి వైస్ ప్రెసిడెంట్‌గా అవకాశం కల్పించిన అధినాయకత్వం**

**రుద్రంపూర్, జూన్ 6 ప్రభాతవార్త:**
నిరంతరం కార్మికుల కోసం అహర్నిశలు పోరాడుతున్న మొగిలిపాక రవి కి మరొకసారి బిఎంఎస్ అదినాయకత్వం అవకాశం కల్పించింది. శుక్రవారం జరిగిన బీఎంఎస్ జనరల్ బాడీ సమావేశంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా మొగిలిపాక రవి మరల ఎన్నికయ్యారు. ఎన్నో సంవత్సరాలుగా కార్మికులతో ఉంటూ కార్మిక సమస్యలపై పోరాడుతూ. కార్మికులను కలుపుకొని వారి యొక్క హక్కులను సాధించుకుంటూ ఎన్నో ఉద్యమాలను చేసిన ఘనత మొగిలిపాక రవిది. తన చేసిన ఉద్యమాలను కార్మికుల కోసం తను అహర్నిశలు కష్టపడుతున్న విధానాన్ని గుర్తించిన బిఎంఎస్ యూనియన్ అధినాయకత్వం మూడవసారి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూన్ 6, ప్రభాతవార్త:**
త్రైమాసిక తనిఖీల్లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్ళీ ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి మాట్లాడుతూ, ఈవిఎంల భద్రత ముఖ్యమైనదని, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులుఆమ్ ఆద్మీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ, బిఆర్ఎస్, బీజేపి, సిపిఐ(ఎం), ఐ.ఎన్.సి.,



తెలుగు దేశం పార్టీ ప్రతినిధులు ఎస్. సుబ్బారావు, వి. రామయ్య, ఎల్.సతీష్ బాబు, వి.రాజేష్, ఎన్.వీర బాబు, ఏ.గోపాల్, పాలడుగు టి.ఆర్. కృష్ణ ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.




# ఓటర్ల హక్కుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఎస్ఐఆర్‌లో గుర్తించిన అనామలసిస్‌లను జూన్ 10లోగా పరిష్కరించాలి
- జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదు
- రాబోయే నాలుగు రోజులు అనామలసిస్ పరిష్కారానికే ప్రాధాన్యత ఇవ్వాలి
- జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్న బీఎల్‌వోలు
- ఎస్ఐఆర్ పై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూన్ 06, ప్రభాతవార్త:**
ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఓటర్ల హక్కుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదనీ, జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమనీ, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో గుర్తించిన అనామలసిస్‌లను జూన్ 10లోగా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులకు ఎస్ఐఆర్ పై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ..ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో 2002 ఎస్ఐఆర్ ఓటరు జాబితాలో నమోదైన ఓటర్లు, వారి వారసులు, కుటుంబ సభ్యులను ప్రస్తుత ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో గుర్తించిన అనామలసిస్ లను వెంటనే సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సుమారు 1.87 లక్షల ఓటర్ల మ్యాపింగ్ జరగగా, 53 వేల అనామలసిస్ లను గుర్తించబడినట్లు తెలిపారు. వీటిని సవరించకపోతే ఆయా ఓటర్ల పేర్లు డ్రాఫ్ట్ జాబితాలో నమోదు కాకపోయే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్‌వో) నిళ్విష్మ 1.0లో అందుబాటులో ఉన్న అనామలసిస్ జాబితాను



పరిశీలించి సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. పేర్లు, ఇంటి పేర్లు, జనన తేదీలు లేదా ఇతర వివరాలలో తేడాలు ఉన్నా అనామలసిస్ గా పరిగణిస్తారని తెలిపారు. అనామలసిస్ సవరణకు తప్పనిసరిగా క్షేత్ర స్థాయి విచారణ నిర్వహించి అవసరమైన ఆధారాలు సేకరించాలని, మొత్తం ప్రక్రియను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ద్వారా రికార్డు చేయాలని ఆదేశించారు. జూన్ 10 తర్వాత నిళి జాబితా ఫ్రీజ్ అవుతుందని, ఆ తర్వాత సవరణ ప్రక్రియ మరింత క్లిష్టతరమవు తుందని తెలిపారు. అందువల్ల రాబోయే నాలుగు రోజులు బీఎల్‌వోలు ఇతర పనులను పక్కనపెట్టి అనామలసిస్ పరిష్కారానికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అన్‌మ్యాప్డ్ ఓటర్ల విషయంలో వారు ప్రస్తుతం గ్రామంలో నివసిస్తున్నారా, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లారా, జీవించి ఉన్నారా లేదా మరణించారా అనే వివరాలను సేకరించాలని తెలిపారు. జనన తేదీలను కూడా ధృవీకరించాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం గుర్తించిన 11 రకాల గుర్తింపు పత్రాలలో ఏదో ఒకటి అన్‌మ్యాప్డ్ ఓటర్లు సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. జూలై 1, 1987కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు. జూలై 1, 1987 నుంచి డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లిదండ్రుల్లో ఎవరిదైన ఒకరి పత్రాన్ని సమర్పించాలని, డిసెంబర్ 2, 2004 తర్వాత జన్మించిన వారు తమతో పాటు, తల్లిదండ్రులిద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సర్వే నిర్వహించి ఎన్యూమరేషన్ ఫారాలు స్వీకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ సక్రమంగా జరిగిన ఓటర్లు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలని సూచించారు. అన్‌మ్యాప్డ్ ఓటర్లు గుర్తింపు పత్రాలను, అనామలసిస్ ఉన్న ఓటర్లు సంబంధిత ఆధారాలను సమర్పించాలని పేర్కొన్నారు. సెర్ప్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, మెప్మా సిబ్బందికి జూన్ 11న ఎస్ఐఆర్‌పై శిక్షణ నిర్వహిస్తామని తెలిపారు. పనితీరు తక్కువగా ఉన్న బీఎల్‌వోలను జూన్ 10లోగా గుర్తించి వారికి ప్రత్యేక సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బీఎల్‌వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. ఇల్లు తాళం వేసి ఉంటే బీఎల్‌వోలు మూడు సార్లు సందర్శిస్తారని, [illegible] ద్వారా కూడా ఎన్యూమరేషన్ ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, డిటిలు, రెవెన్యూ , సెర్ప్, ఏఓలు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లోటస్ హిల్స్ కుటుంబ సభ్యుల సంక్షేమ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- కమిటీ అధ్యక్షుడిగా తన్నీరు రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా అయినాల శ్రీనివాసరావు
- రెండోసారి ఎన్నిక పట్ల ఎన్నిక హర్షం

**ఖమ్మం జూన్ 6, ప్రభాతవార్త :** ఖమ్మం కార్పొరేషన్ 16వ డివిజన్ పరిధిలోని బోనకల్ రోడ్డులో ఉన్న లోటస్ హిల్స్ లో శనివారం నిర్వహించిన లోటస్ హిల్స్ కుటుంబ సభ్యుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా తన్నీరు రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా అయినాల శ్రీనివాసరావు, కోశాధికారిగా వెంకట్ (లెక్చరర్) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బొబ్బా శ్రీనివాసరావు, పాశంగుల




రామారావు, కారుమూరి హైమావతిలను ఎన్నుకోగా, గౌరవ సలహాదారులుగా పత్తిపాక వెంకన్న, వాకా శ్యాంసుందర్ రెడ్డి, జ్యోతి బాసులను నియమించారు. అదేవిధంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ ఈసీ సభ్యులను కూడా సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు లోటస్ హిల్స్ కాలనీలో నివసిస్తున్న కుటుంబాల సంక్షేమం, అభివృద్ధి, పరస్పర సహకారానికి కృషి చేయాలని సమావేశంలో సభ్యులు ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు కాలనీ వాసులు అభినందనలు తెలియజేశారు.

## రేపు ప్రజావాణి కార్యక్రమం రద్దు

**ఖమ్మం జూన్ 6, ప్రభాతవార్త :**
జూన్ 8న సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు సోమవారం నిర్వహించు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొననున్నందున జూన్ 8న నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నీట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- జిల్లాకు కేటాయించిన మహిళ సమాఖ్య ఆర్టీసీ బస్సుల ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి తగిన చర్యలు చేపట్టాలి
- ప్రభుత్వ పాఠశాల పున: ప్రారంభంలోపు యూనిఫామ్స్ సిద్ధం చేయాలి

**ఖమ్మం, జూన్ 06, ప్రభాతవార్త:** నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు




పకడ్బందీగా నిర్వహించాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి అన్ని జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నీట్ పరీక్ష నిర్వహణ, ప్రభుత్వ పాఠశాల పున:ప్రారంభం కు యూనిఫామ్స్ తయారీ, వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం, ధాన్యం కొనుగోలు పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ఖమ్మం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. పరీక్ష కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీలు, బల్లలు, కుర్చీలు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌళిక సదుపాయాలను సమకూర్చాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన రూట్ లో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలనీ, విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ప్రతి విద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లోని అన్ని బస్సులు ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని సూచించారు. మహిళలకు మార్గమధ్యలో భోజనాలు, తాగు నీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఈఓ చైతన్యజైనీ, డిఎంహెచ్ఓ రామారావు, ఆర్టీసీ డీఎం, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్‌లను ఆక్రమించవద్దు

## - మణుగూరు ఎంపీవో వెంకటేశ్వరరావు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6:**
రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణదారులు ఫుట్ పాత్ లను ఆక్రమించవద్దని మణుగూరు ఎంపీవో పల్నాటి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఆయన శనివారం మణుగూరు మండలంలోని సమితి సింగారం గ్రామపంచాయతీ సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. కూనవరం రైల్వే గేట్ నుండి జూనియర్ కాలేజ్ వరకు నూతనంగా చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్‌లతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మణుగూరు పంచాయతీ సుందరీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఈ అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ప్రజలు, మేధావులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారస్తులు పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



## - ట్రాఫిక్ నియంత్రణకు సహకరించండి

పాదచారులు క్షేమంగా నడిచేందుకు ఫుట్ పాత్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని, అవి ఆక్రమణలకు గురికాకుండా ఉంటేనే పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సాధ్యమవుతుందని ఎంపీఓ స్పష్టం చేశారు. వ్యాపారులు తమ బోర్డులను, సామాగ్రిని ఫుట్ పాత్‌లపై పెట్టవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జక్కుల అశోక్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఏఎం చారీ, ఎండి యాకూబ్ అలీ, భాగం రవి మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత ఆరోగ్యానికి శ్రేయస్కరం: ఎంపిడిఓ ముత్యాలరావు

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 06:**
మల్లెలమడుగు గ్రామపంచాయతీ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా సర్పంచ్ మచ్చా నరసింహారావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యంగా రాబోయే వర్షాకాలం సీజన్లో దృష్టిలో ఉంచుకొని వరదలు వచ్చినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి,వర్షాకాలం సీజన్లో వ్యాధులు రాకుండా గ్రామ ప్రజలు ఏ ఏజాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై ప్రజలకు వివరించారు.ఈ గ్రామసభ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన అశ్వాపురం ఎంపీడీవో ముత్యాలరావు మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం సీజన్లో కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని రోగాల బారిన పడకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత



ఆరోగ్యానికి శ్రేయస్కరం అని తెలిపారు, ఏఈఓ మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వం సూచించిన సన్న రకం వడ్లనే పంటగా వేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,ఉపసర్పంచ్ గాడిద మహేష్,పంచాయతీ సెక్రెటరీ,జ్యోతి రెడ్డి, గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అశ్వాపురంలో ప్రోటోకాల్ రగడ

## - అధికారిక వేదికను పార్టీ వేదికగా మార్చారు

## - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 06;**



అశ్వాపురం మండల కేంద్రంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటన సందర్భంగా ప్రోటోకాల్ రగడ రాజుకుంది.ఈ సంఘటన పై బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ అధికారులపై మండి పడ్డారు.శనివారంఅశ్వాపురం మండలం కేంద్రంలో ఉన్నటువంటి రైతు వేదిక నందు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పర్యటనలో భాగంగా అశ్వాపురం రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి ౖ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వేదికపై ప్రజాప్రతినిధులు కాకుండా పార్టీ నాయకులను పిలవడం చాలా విడ్డూరమని ఆయన అన్నారు.జరిగేది ప్రభుత్వ కార్యక్రమమా లేదా పార్టీ కార్యక్రమమా అని ప్రశ్నించారు.గతంలో అధికారులు కూడా ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్స హించడంతో సంబంధిత అధికారులను ప్రశ్నించగా మరల ఇటువంటి పొరపాటు జరగకుండా చూస్తామన్నారని,ఈ రోజు అదే పద్ధతిని కొనసాగిస్తూ అధికారిక కార్యక్రమాలను వేదిక పై పార్టీ నాయకులతో నిర్వహిస్తున్నందున అత్యుత్సాహం ప్రదర్శించటం సరికాదన్నారు.ఇట్టి విషయాన్ని సాక్షాధారాలతో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.అధికారులు ఇకనైనా తమ పద్ధతిని మార్చుకొని వ్యవహరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,సూదిరెడ్డి గోపిరెడ్డి,నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్,మండల యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ,చుంచు రామ్మూర్తి,కళ్యాణపురం సర్పంచ్ లకావత్ రామారావు,గుంపెన శ్రీను,శివారపు డాక్టర్ బాబు,కాట్రాజ్ కొండల్,తాటి వెంకటేశ్వర్లు,తోకల వెంకటేశ్వర్లు,మేకల భాస్కర్,కాలవ సంసోన్,తదితరలు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం, ప్రభాతవార్త జూన్ 06;**
అశ్వాపురం మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన మొత్తం రూ. 38,42,408 విలువ గల చెక్కులను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.ఈ సందర్భంగా అశ్వాపురం రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ సూర్యప్రకాష్, హౌసింగ్ ఏఈ ఉదయ్ కుమార్,సూపరింటెండెంట్



పిచ్చేశ్వరరావు, ఆర్ఐ లీలావతి,గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్, తుక్కాని మధుసూదన్ రెడ్డి, వేములపల్లి రమేష్, సర్పంచులు సబ్కా పిచ్చయ్య,కోర్సా కృష్ణ,ఇర్పా కవిత,జిమ్మా ఝాన్సీ,కుంజా జాను,మూలమ్మ,లంకమల్ల కొండలరావు, సోడే వెంకటేశ్వర్లు,తెల్లం వీరభద్రం, ఎం.డి. షార్ఫుద్దీన్, వేముల విజయ్, కోలా శశికాంత్, నూకల సంపత్, షారుక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే గ్రామసభ

## - రామచంద్రాపురం సర్పంచ్ భూరెడ్డి స్వాతి

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 06;**
ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ను నిర్వహించిందని సర్పంచ్ భూరెడ్డి స్వాతి అన్నారు. మండలంలోని రామచంద్రపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్ భూరెడ్డి స్వాతి అధ్యక్షతన శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటి వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు,కల్యాణలక్ష్మి, గృహ జ్యోతి,మహిళకు ఉచిత బస్సు తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తు ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వులు చూడటం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు ఇస్తూ ముందుకు వెళ్తుందని ఆమె తెలిపారు , మండల విద్యాధికారి వీరస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న అన్ని సదుపాయాలను పొందాలని, అనవసరంగా ప్రైవేటు పాఠశాలలో డబ్బులు వృధా




చేసుకోరాదని. బడి ఈడు పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని తెలియజేశారు.అనంతరం రామచంద్రాపురం ఫీడర్ లో ఏఎల్ఎం విధులు నిర్వర్తిస్తున్న సుబ్బారావు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇటీవల ఉత్తమ ఉద్యోగి గా అవార్డు పొందిన నేపథ్యంలో వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎపిఓ సీతారామయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ కిషోర్ వివిధ శాఖ అధికారులు,పంచాయతీ కార్యదర్శి,ఎఈఓ,ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు, ఆయాల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

## - మండల విద్యాశాఖ అధికారి వి. వీరస్వామి



**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 06;**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు, ఆయాల నియామకాలకు సంబంధించి అశ్వాపురం మండల పరిధిలోని రెండు పాఠశాలల్లో ఖాళీలు ఉన్నట్లు మండల విద్యాశాఖ అధికారి వి.వీరస్వామి తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని జగ్గారం ప్రాథమికోన్నత పాఠశాల మరియు బంజర నెల్లిపాక (సవళ్లగూడెం)ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు, ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.మండలం లోని అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రీ ప్రైమరీ టీచర్ ల పోస్టుకు ఇంటర్,ఆయాల పోస్టుకు ఏడవ తరగతి అర్హత ఉండాలని ఈ రెండింటికి వయస్సు 18 నుండి 44 సంవత్సరాలు ఉండాలని అన్నారు.దరఖాస్తుతో పాటు ఆధార్,కులం,నివాసం,రెండు పాస్ ఫోటో లతో పాటు అర్హతలకు సంబంధించి తదితర ధ్రువపత్రాల లను జత పరచాలని జత పరిచిన జిరాక్స్ ప్రతులను గెజిటెడ్ అధికారి ద్వారా ధృవీకరించి దరఖాస్తుకు జతచేసి మండల విద్యాశాఖ కార్యాలయంలోఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని ఎంఈఓ వీరస్వామి స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 06;** పినపాక నియోజకవర్గ ప్రజలకు గృహ కల సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకున్న నూతన గృహాలలో ఈరోజు నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు చింతలపూడి సుకన్య, గన్నారపు రాజేశ్వరి (2వ వార్డ్ మెంబర్), సోడే సుభద్ర, పొడియం కుమారి, నాగుల నాగలక్ష్మి ౖ, మన్నెం సత్యవాణి నూతన గృహాలలో గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించగా,ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,పేద ప్రజలకు సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష ్యమని,అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ముత్యాలరావు, హౌసింగ్ ఏఈ ఉదయ్, సెక్రటరీ వేణుప్రియ,జిపిఓ చిరంజీవి,గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం

**ఇల్లందు, జూన్ 6, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా శనివారం ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని పలువురు వార్డులు, చల్లసముద్రం గ్రామపంచాయతీలో జరిగిన గ్రామ, వార్డు సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, మొక్కల పెంపకం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. పల్లె ప్రాంతాల్లో రైతులు అంతర మార్పిడి పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు పరిశుభ్రత పాటిస్తేనే అంటువ్యాధులను



నివారించగలమని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్ వంటి పథకాలు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

**- సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**

**టేకులపల్లి ప్రభాతవార్త:** టేకులపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా



ఎస్పీ రోహిత్ రాజ్ ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో సమావేశమైన ఎస్పీ పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం స్టేషన్‌లోని



రికార్డులను పరిశీలించి, పరిధిలో నమోదైన వివిధ కేసుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అలాంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మట్కా, జూదం, కోడి పందాలు, పేకాట, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ వాహనాలతో విస్తృతంగా సంచరిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి డీఎస్పీ వెంకన్న బాబు, సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు రాజేందర్, శ్రీనివాసరెడ్డి, సోమేశ్వర్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖేతి బచావో అభియాన్ కార్యక్రమం

**- రైతులు సేంద్రియ ఎరువులపై మొగ్గ చూపాలి:**

**శాస్త్రవేత్త డా. భరత్**

**టేకులపల్లి ప్రభాతవార్త:** కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 30 రోజుల (జూన్ 1 నుండి 30, 2026 వరకు) ఖేతి బచావో అభియాన్ కార్యక్రమం లో భాగంగా మట్టి పరీక్షా, సమతుల్య ఎరువుల వినియోగం అనే కార్యక్రమాన్ని టేకులపల్లి మండలం బోడు గ్రామంలో జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. టి. భరత్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు పోటీతత్తంతో మోతాదుకు మించి ఎరువులను వాడకం చెయ్యడం వలన భూసారం తగ్గిపోతుందని తెలియపరిచారు. కావున రైతులు జాగృతులయ్యి విచక్షనతో ఎరువుల వినియోగన్ని చేపట్టాలని, రైతులు ప్రతి ఒక్కరు మట్టి పరీక్షా చేయించుకోవాలి కోరటం జరిగినది. అలాగే రైతులు మార్కెట్ లో డిమాండ్ ఉన్న వరి రకాలు ముఖ్యంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వావిద్యాలయం వారు విడుదల చేసిన రకాలను ఎంచుకొని సాగు చేసుకోవాలని చెప్పారు. అలాగే రైతులు కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా వరిలో



అందిస్తున్న రకాలు డబ్ల్యూ జి ఎల్ 44(సిద్ది) అలాగే కె ఎన్ ఎమ్ 1638 పొంది అధికంగా దిగుబడులను సాధించాలని తెలిపారు. ఉద్యాన శాస్త్రవేత్త శివ మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరు ఇంట్లోనే ప్రకృతి వ్యవసాయ విధానంలో కూరగాయలు పండించేకోవాలని కోరటం జరిగినది . అదేవిధంగా రైతులు ఒకే రకమైన పంటలను పండిస్తున్నారు. అందువలన ఇది రైతులకు కూడా గిట్టుబాటు కావడం లేదు. కనుక రైతులు ఉద్యాన పంటలు ఆయిల్ పామ్, మునగ సాగు తీగజాతి కూరగాయల ద్వారా పంట మార్పిడి పాటించడం ద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందటంతో పాటు నేలతల్లి ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో 40 మంది రైతులు పాల్గొనడం జరిగినది జరిగినది.

# జూన్ 10న ఇల్లందులో ఐఎఫ్‌టియు జిల్లా రాజకీయ తరగతులు

**ఇల్లెందు అర్బన్, జూన్ 6, ప్రభాతవార్త :**

జూన్ 10న ఇల్లెందులో జరుగు భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు, జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని ముకుందాపురం ఏరియాలో గ్రామపంచాయతీ, హమాలీ కార్మికుల వద్దకరపత్రలద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, జిల్లా నాయకులు నరాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రాజకీయ తరగతులలోజాతీయ కార్మిక పోరాటాలు ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు, అంతర్జాతీయ కార్మిక పోరాటాలు ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం. శ్రీనివాస్, నాలుగు లేబర్ కోడ్లను ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులుజే. సీతారామయ్య, ఐఎఫ్టియు కర్తవ్యాలు జిల్లా




అధ్యక్షులు కే. సారంగపాణి హాజరై ప్రసంగిస్తారనిఅన్నారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు రామండ్ల మోహన్ రావు, తొండల సర్వయ్య, ఐలు ఉప్పలయ్య, చిత్తారి వెంకన్న, పూనెం లక్ష్మణ్, కార్మికులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యేకు వినతి

**ఇల్లందు, జూన్ 6, ప్రభాతవార్త:**



వ ం డ ల ం ల ో ని ముత్తారపుకట్ట పాఠశాలలో వసతులు మెరుగుపర్చాలని కోరుతూ శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కబ్బాకుల రవి, పీఏసీఎస్ డైరెక్టర్ కిన్నెర నర్సయ్య ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో తరగతి గదుల స్లాబ్, ఫ్లోరింగ్, కిటికీలు, వంటగది, మూత్రశాలలు, నూతన మరుగుదొడ్లు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు కబ్బాకుల రవి, కిన్నెర నర్సయ్య తెలిపారు.

# విత్తన దుకాణాలు తనిఖీ వ్యవసాయ అధికారులు

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



టేకులపల్లి లో విత్తన దుకాణాల ను జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబూరావు మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణతో కలిసి ఆకస్మిక తనికి చేశారు విత్తన పాకెట్స్ ను స్కాన్ చేసి ప్రభుత్వం ధృవీకరణ చేసిన కంపెనీ వ లేదా అని చూడడం జరిగినది అలాగే కంపెనీ యొక్క లైసెన్స్ వెరిఫై చేసి విత్తన డీలర్స్ నాణ్యమైన విత్తనాలను రైతులకు ఇవాల్సినదిగా సూచించారురైతులు ఎవరు ఇతర రాష్ట్రాల నుండి విత్తనాలు తెచ్చుకోవద్దని లైసెన్స్ కలిగిన డీలర్ వద్దనే కొనుగోలు చేయాలని రైతులకు దళారులను నకిలీ విత్తనాలు అమ్మే దుకాణాలను వెళ్లి మోసపోవద్దని సూచించారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**టేకులపల్లి, ప్రభాతవార్త:**




టేకులపల్లి మండలం లక్ష గూడెం గ్రామపంచాయతీ నందు నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక గ్రామసభను గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్రనాథ్ పరిశీలించడం జరిగింది. పని చేస్తున్న కూలీలతో మాట్లాడుతూ దినసరి వేతనం రోజుకు రూ 307/ పని చేయాలని కోరారు. నర్సరీని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ కాలంగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, గ్రామ ఉపసర్పంచ్ కంగల సరోజ, గ్రామ కార్యదర్శి సునీత, ఏ ఈ ఓ రెహానా బేగం, వైద్య శాఖ సిబ్బంది మానస, జిపిఓ కన్నయ్య, విద్యాశాఖ కుంజా రవి, విద్యుత్ శాఖ లచ్చు, టి ఏ బీముడు, ఎఫ్ ఎ సత్యనారాయణ, వివో సభ్యులు, గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బూత్‌స్థాయి శిక్షణా తరగతులు



**దమ్మపేట, జూన్ 6 ప్రభాతవార్త:**

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బూత్‌స్థాయిశిక్షణా తరగతులు విజయవంతంగా జరిగాయి. ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర అత్యంతకీలకమని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ ఓటరు జాబితాల పరిశీలన ఓటర్లకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై బూత్ స్థాయి ఏజెంట్లకు సమగ్రంగా అవగాహన కల్పించారు. ప్రతి బూత్‌లో సమర్థవంతంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల నిబంధనలు బూత్ నిర్వహణ, ఓటరు నమోదు ప్రక్రియ క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తోట దేవి ప్రసన్న, చీకటి కార్తీక్, సుంకవల్లి వీరభద్రం, రాణా ప్రతాప్ పాల్గొన్నారు.

## నాలుగు ఫ్రీ ప్రైమరీ పాఠశాల లు మంజూరు

**తల్లాడ జూన్ 6: ప్రభాత వార్త**

తల్లాడ మండలానికి నాలుగు ఫ్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరయ్యాయని ఎంఈఓ ఎం దామోదర్ ప్రసాద్ తెలిపారు బిల్లుపాడు వెంకన్నపేట కలకోడిమా గ్రామాలకు పాఠశాలలు మంజూరైనట్లు తెలిపారు ఆయాలు ఏడో తరగతి ఉత్తీర్ణత ఇన్స్పెక్టర్లు ఇంటర్ ఆపై విద్యార్థులు కలిగి ఉండాలని అర్హులైన వారు ఈనెల 8 9 తేదీలలో దరఖాస్తులను మానవ వనరుల కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు 11వ తేదీన తాసిల్దార్ ఎంపీడీవో తన సమక్షంలో పారదర్శకంగా ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని దామోదర్ ప్రసాద్ తెలిపారు

## ఘనంగా ప్రజా పాలన గ్రామసభలు..



**తల్లాడ జూన్ 6: ప్రభాతవార్త**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం మల్లారం పినపాక గొల్లగూడెం గ్రామాల్లో సర్పంచులు గుర్రం శ్రీనివాసరావు అద్దంకి యశోద కోడూరు ఉమా అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు పినపాక లో జరిగిన గ్రామసభలో తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి మల్లారం గొల్లగూడెం గ్రామాల్లో జరిగిన సభల్లో ఎంపీడీవో ఎస్ శ్రీధర్ రాజు పాల్గొని గ్రామసభ యొక్క ఆవశ్యకతను వివరించారు గ్రామసభల్లో వచ్చిన ఆర్జీలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి చొరచూపుతామన్నారు ఈ కార్యక్రమంలో గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్



కార్యదర్శి ఏఈఓ ఎస్ కే హసీనా తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల్ని ఉపాధ్యాయులని సన్మానించిన పాలకవర్గం

**తల్లాడ జూన్ 6: ప్రభాతవా ర్త**

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వివిధ అకాడమిక్ ఫలితాలలో ప్రథమ స్థానంలో నిలిచిన పలువురు విద్యార్థులను గుమ్మా స్ఫూర్తి, బెజవాడ లిఖిత నాగేశ్వరి, తాళ్ల ధన్యశ్రీ లను ఆ గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ) శాలువాలతో ఘనంగా సన్మానించి, సత్కరించారు. అనంతరం మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించాలని. గ్రామానికి, మండలానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని. ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ముందుగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజాను గ్రామ పంచాయతీ తరఫున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ దామోదర్ ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది, పాల్గొన్నారు.

## ఐటిడిఏ పాలకమండలి సమావేశం నిర్వహించాలి



**అశ్వారావుపేట అర్బన్, జూన్ 6 ప్రభాతవార్త:**

ఐటీడీఏ పాలకమండలి సమీక్ష సమావేశం జరిపి సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎంపీమిడియం బాబురావు డిమాండ్ చేశారు. పేటలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశంలో బాబురావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్న ఐటిడిఏ పాలకమండలి సమీక్ష సమావేశం జరగడంలేదని వెంటనే జరపాలని డిమాండ్ చేశారు. ఎందుకంటే ఐటీడీఏ పాలకమండలి సమావేశం ప్రతి ఆరు నెలలు కోసారి జరిగితే అనేక సమస్యలు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. ఐటీడీఏ పరిధిలో అనేక సమస్యలు పరిష్కారం కావడంలేదని ట్రైకర్ లోన్లు పెండింగ్లో ఉన్నాయని వాటికి ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు ఇవ్వడం లేదని సోలార్ విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. మారుమూల ప్రాంతాలకు మంచినీళ్ల బోర్లు రహదారులు త్రీఫేస్ కరెంటు సమస్యలు పరిష్కరించాలని ఆయన అధికారులను ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి నిర్వహించి ఆదివాసి నిరుద్యోగుల సమస్యను పరిష్కారం చేయాలని అన్నారు. లేదంటే రానున్న కాలంలో పెద్ద ఎత్తున తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారం పుల్లయ్య, మడివి రమేష్, పాయం నరసింహారావు, సోడెం ప్రసాద్, కుంజా శ్రీను, దుబ్బ గోవర్ధన్, తోలం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేట మున్సిపాలిటీలో ముమ్మరంగా గ్రామ సభలు



**అశ్వారావుపేట రూరల్, జూన్ 6 ప్రభాతవార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక్త వార్డు సభలు అశ్వారావుపేట మున్సిపాలిటీపరిధిలో ముమ్మరంగా సాగుతున్నాయి. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 10,11, 19, 20, 21, 22 వార్డుల పరిధిలో ఉన్న ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో 2వరోజు వార్డు సభలను నిర్వహించారు. ఈ సభలు మున్సిపల్ చైర్ పర్సన్‌జల్లిపల్లి శశికళ అధ్యక్షతన జరగగా ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న 6గ్యారెంటీల పథకాల గురించి ప్రజలకు కూలంకషంగా వివరించారు. ఈ సభలలోమున్సిపల్ వైస్ చైర్మన్ జల్లిపల్లి రమేష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకోసం నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తున్నామని, ఇంకా ఎవరైనాఅర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో ఇందిరమ్మ గృహాలను నిరుపేద కుటుంబాలకు సత్వరమే అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. వార్డులలో నెలకొన్న ప్రజా సమస్యలను నిరంతరం పరిశీలిస్తున్నామని, ముఖ్యంగా ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు అధికారులతో సమేకమై తక్షణ నివారణ చర్యలు తీసుకుంటున్నామని వైస్ చైర్మన్ తెలిపారు. పట్టణ ప్రగతిలో భాగంగా ప్రతి ఇల్లూ, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కోరారు. తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపాలిటీ వాహనాలకు అందించడం ద్వారా గృహ యజమానులు సహకరించాలన్నారు. ఈ సభలలో మున్సిపల్ కమిషనర్ తూడి దిలీప్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు మిండ హరిబాబు, నార్లపాటి మోనిక, నార్లపాటి మహేష్, ఎస్ కే నూర్జహాన్, నార్లపాటి దివాకర్, జీనుగు రవీంద్ర లతో పాటు కాంగ్రెస్ నాయకులు, పలు శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.






## 8న రాకేష్ రెడ్డి ఈక్లాసెస్ యాప్ లాంచ్

**దమ్మపేట రూరల్ జూన్ 6 ప్రభాతవార్త**

:ఈనెల 8న కొత్తగూడెంలో రాకేష్ రెడ్డి ఈ క్లాసెస్ యాప్ లాంచ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు నాణ్యమైన, ఉచిత పోటీ పరీక్షల శిక్షణ అందించాలనే లక్ష్యంతో కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో, చక్రవర్తి ఈ క్లాస్ రూమ్ భాగస్వామ్యంతో రూపొందించిన రాకేష్ రెడ్డి ఈ క్లాసెస్ యాప్ లాంచ్ కార్యక్రమాన్ని జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఈ యాప్ ఒక గొప్ప అవకాశమని అన్నారు. పోటీ పరీక్షలకు సంబంధించిన నాణ్యమైన కోర్సులు, స్టడీ మెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత్వం పూర్తిగా ఉచితంగా అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ఈ నెల 8వ తేదీ న ఉదయం 10 గంటలకు కొత్తగూడెం క్లబ్, రైటర్ బస్తీలో నిర్వహించనున్న రాకేష్ రెడ్డి ఈ క్లాసెస్ యాప్ లాంచ్ అవేర్నెస్ ప్రోగ్రాం కు జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, నిరుద్యోగ యువతీ, యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: జారె

**దమ్మపేట, జూన్ 6 ప్రభాతవార్త:**



మండలంలోని లింగాలపల్లి, జమేదారుబంజర, దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా నిర్వహిస్తున్న ఈ గ్రామసభలు ప్రజాపాలనకు అద్దం పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఏడు ముఖ్య అంశాలపై గ్రామస్థులతో ప్రత్యక్షంగా చర్చించి వారి సమస్యలు సూచనలు అవసరాలను తెలుసుకున్నారు. త్రాగునీటి సరఫర వర్షాకాల సన్నద్ధత ఘనవ్యర్థాల నిర్వహణ జలసంరక్షణ మొక్కల పెంపకం వనసంరక్షణ ఓటర్లజాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వరదలు, విపత్తుల నిర్వహణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో తలెత్తుతున్న సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి గ్రామసభను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామసభలు కేవలం సమావేశాలు కాకుండా గ్రామాల భవిష్యత్ అభివృద్ధికి మార్గదర్శక వేదికలుగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్ రెడ్డి, సర్పంచ్ పగడాల రమాదేవి, ఈశ్వరప్రగడ నాగభూషణం, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, జూన్ 6 ప్రభాతవార్త:**



మండలంలోని పాతలచ్చాపురం గ్రామంలో జరుగుతున్న అంతర్గత విధుల్లో నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం పరిశీలించారు. ఎమ్మెల్యే జారె అధికారులకు అవసరమైన సూచనలుచేశారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలు వారి అవసరాలను తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గ్రామ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న విద్యుత్ సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపిన ఎమ్మెల్యేకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలే తమకు ముఖ్యమని నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు కొండబోలు సురేష్ ఆర్థిక సహాయం

వైరా టౌన్ జోన్ 6 (ప్రభాతవార్త)

ప్రముఖ ఎన్నారై కొండబోలు సురేష్ మరియు వారి సోదరి కొండబోలు లలిత సహకారం తో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వైరా మండలంలో ని ప్రభుత్వ హైస్కూల్స్ లో పదవ తరగతి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు 10,000 మరియు 7500 చొప్పు ననగదు ప్రోత్సాహకాలను అందజేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రామదాస్ నాయక్ అందచేసారు. ఈ కార్యక్రమం లో శాసన సభ్యులు రాందాస్ నాయక్ మాట్లాడుతూ కొండబోలు సురేష్ దాతృత్వాన్ని ప్రశంసించారు. బీద విద్యార్థులకు కొండబోలు సురేష్ అండ అని ప్రశంసించారు,



ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి శ్రీ చావా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం ప్రథమ బహుమతులు 21( 2,10,000) ద్వితీయ బహుమతులు 17500/ (127,500) చొప్పున నగదు బహుమతులు ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది. కార్యక్రమంలో వైరా మండలం నుంచి గత విద్యా సంవత్సరంలో 90 పైగా హాజరుతో పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నుండి అందిన ప్రశంసా పత్రాలను శాసనసభ్యులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు శ్రీ కాపా మురళి, వైరా మున్సిపల్ టౌన్ 13వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి ముళ్లపాటి విజయలక్ష్మి , కొండబోలు సురేష్ మిత్రులు బెజవాడ వీరభద్రం, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ బోళ్ళ గంగారావు, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి , నాయకులు పొదిలహరినాథ్, మచ్చ వెంకటేశ్వర రావు, గూడపాటి సూర్య ప్రకాశరావు వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## 20 వ వార్డ్ లో గ్రామ సభ విజయవంతం

వైరా టౌన్ జోన్ 6 (ప్రభాతవార్త)




శనివారం 20 వ వార్డ్ లో కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు అధ్యక్షతన జరిగిన గ్రామసభ విజయవంతమైంది. ఈ గ్రామసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డి సి సి హెల్త్ సెల్ చైర్మన్ డాక్టర్. కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, త్రాగు నీరు మరియు పరిసరాల పరిశుభ్రత వంటి విషయాలమీద ప్రజలకు అవగాహన కల్పించారు.వార్డ్ లో ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ కి సంబందించిన దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయి. వార్డ్ ప్రజలు అందించిన పెన్షన్ మరియు ఇందిరమ్మ ఇండ్ల అప్లికేషన్ ల మీద సానుకూలంగా స్పందించారు. ఈ సభలో కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో గవర్నమెంట్ మెడికల్ సిబ్బంది ద్వారా ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు లో దాదాపు 150 మంది వరకు షుగర్ మరియు బి.పి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సూపర్ వైజర్ సుధీర్,సానిటరీ ఇన్స్పెక్టర్, వాటర్ డిపార్ట్మెంట్ మరియు వార్డ్ నాయకులు పువ్వాళ్ళ రాము, బిక్కా, నాగమణి, పండు, పృథ్వి, లక్ష్మీబాయి, విజయ్ రాము, దుర్గయ్య, నాగేశ్వరరావు, కృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కోహెడకు తరలి వెళ్లిన ఏఎంసీ పాలకవర్గం

ఏన్కూరు, జూన్ 06, ప్రభాత వార్త :



రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం..కోహెడ ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అ నుగుణంగా. .అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించబోతున్న పండ్ల మార్కెట్ నిర్మాణ కార్యక్రమానికి మండల కేంద్ర మైన ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్,పాలకవర్గం సభ్యులు,అధికారులు,సి బ్బం ది,బస్సులో తరలి వెళ్లారు.ఈ పండ్ల మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతు ల మీదుగా శంకు స్థాపన చేస్తున్నందున జిల్లాలోని ఏఎంసీ పాలకవర్గాలు, అధికారులు ,సిబ్బంది,బస్సుల్లో తరలి వె ళ్లా రు.ఈ నేపథ్యంలో ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈ కార్యక్రమానికి తరలి వెళ్లేందుకు ఏఎంసీ చైర్మ న్ గుగ్గులోతు లచ్చి రాంనాయక్ జెండా ఊపి ప్రారంభించారు.

## విద్యార్థులు అన్ని వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేరాలి

**కొమ్మినేపల్లి ఉన్నత పాఠశాల**

**ఉపాధ్యాయుల బడిబాట**

కామేపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కామేపల్లి మండలం కొమ్మినేపల్లి హై స్కూల్ ఉపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు కోరారు.శనివారం కొమ్మినేపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్ర మం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం బోధన జరుగుతుందని శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తారని తెలిపారు.పుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు, బ్యాగులు లాంటి 24 రకాల వస్తువులు ఉచితంగా అందజేయడం జరుగుతుందని వెల్లడించారు.ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చదివించాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎం.విజయ కుమారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**నామినేటెడ్ పదవులలో శాలివాహనులకు ప్రాతినిధ్యం కల్పించాలి**

**శాలివాహన సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుమ్మడిదల వెంకటనారాయణ**

**వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ కు వినతి**

వైరా టౌన్ జూన్ 6 (ప్రభాతవార్త)

కుమ్మరి వృత్తిదారులకు శాలివాహన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో శాలివాహనులకు ప్రాతినిధ్యం కల్పించాలని శాలివాహన సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుమ్మడిదల వెంకటనారాయణ డిమాండ్ చేశారు.శనివారం కుమ్మరి వృత్తిదారులకు "శాలివాహన ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను శాలివాహన సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శాలివాహన (కుమ్మరి) సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుమ్మడిదల వెంకటనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పలు వృత్తి కులాలకు ఫెడరేషన్లు, కార్పొరేషన్లను ఏర్పాటు చేసినారని తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కుమ్మరి కులస్తులకు ఫెడరేషన్ ఏర్పాటు చేసినారని, కానీ అనుకోని పరిస్థితులలో వైఎస్ఆర్ మరణించిన తర్వాత అప్పటినుండి ఇప్పటివరకు ఫెడరేషన్ ఏర్పాటు సమస్య పెండింగ్లో ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి దృష్టి సారించి శాలివాహన ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. శాలివాహన ఫెడరేషన్ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సహాయ సహకారాలు అందించాలాలని ఎమ్మెల్యే మాలోతు రామదాసు కు నాయకులు కోరారు. అదేవిధంగా కుమ్మరి శాలివాహనులకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయిలో కూడా శాలివాహనులకు ప్రాతినిధ్యం లేదని తెలిపారు. ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో కుమ్మరి వృత్తి దారులకు తగిన ప్రాతినిధ్యం కల్పించి ప్రోత్సహించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ శాలివాహన ఫెడరేషన్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం ప్రముఖ నాయకులు దునుకు వేలాద్రి, శనగారపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**మండల ప్రత్యేక అధికారి**

కారేపల్లి,జూన్ 6 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రయత్నిస్తున్నామని మండల ప్రత్యేక అధికారి చందన్ కుమా ర్ అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల)లో భాగంగా గిద్దె వారి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో సింగరేణి మండలం ప్రత్యేక అధికారి చందన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలైన ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు తెల్ల రేషన్ కార్డులపై వస్తున్న సన్నబియ్యం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్షాకాలంలో వచ్చు వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నేడు ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు తోపాటు పచ్చదనం పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఈసాల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ దేగల భాగ్యలక్ష్మి ఉపేందర్ మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్ రావు,ఇరిగేషన్ ఏఈ నాగయ్య వ్యవసాయ విస్తరణ అధికారులు సివిల్ సప్లై ఆర్ఐ వీరయ్య,డీలర్ల సంఘం అధ్యక్షులు బద్రునాయక్,అధికారులు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి విద్యార్థుల ప్రతిభకు రాష్ట్ర స్థాయి గుర్తింపు...

**- బీసీ సంక్షేమ శాఖ మంత్రిచే సత్కారం..**

**- అఖిల్, ఉదయ్‌కుమార్‌లకు నగదు ప్రోత్సాహకం...**



**సత్తుపల్లి జూన్ 6 ప్రభాతవార్త:**
సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయంలో పదో తరగతి చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారు. స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో నివాసముంటూ విశ్వశాంతి విద్యాలయంలో విద్యనభ్యసించిన అఖిల్, ఉదయ్‌కుమార్‌లు పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించినందుకు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సత్కార కార్యక్రమంలో అవార్డులు, నగదు, అందుకున్నారు. కల్లూరు డివిజన్ పరిధిలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులుగా అఖిల్, ఉదయ్‌కుమార్‌లు నిలిచారు. అఖిల్ 600 మార్కులకు గాను 574 మార్కులు, ఉదయ్‌కుమార్ 555 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని లాల్ సేవా భవన్‌లో శనివారం నిర్వహించిన అభినందన సభలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి మాయాదేవి తదితరులు విద్యార్థులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అలాగే ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ప్రోత్సాహక నగదు చెక్కులను అందించారు. విద్యార్థుల ఈ విజయంపై స్థానిక బీసీ వసతి గృహ సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు, విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ల సత్యనారాయణ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## సింగరేణిలో 26.51 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు మాత్రమే...

**- 2014 నుంచి 2024 మధ్య సగటున 50 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు**

**- గతంతో పోల్చితే ఇదే అతి తక్కువ బొగ్గు స్టాక్**

**- బాధితులు, యాజమాన్యం ఫిర్యాదుల నేపథ్యంలో కొనసాగుతున్న ఏసీబీ విచారణ**

**- మెడికల్ బోర్డు కేసులో ఇప్పటికే ఇద్దరి అరెస్టు**

**- సింగరేణి యాజమాన్యం వివరణ**

**కొత్తగూడెం, జూన్ 6 ప్రభాతవార్త:**
137 ఏళ్లుగా మైనింగ్ రంగంలో ఉన్న సింగరేణి కాలరీస్ దశాబ్దాలుగా దక్షి ణాదిలో పలు రాష్ట్రాలకు నిరాటంకంగా బొగ్గు రవాణా చేస్తోంది. ఇందుకోసం సింగరేణి ఉత్పత్తి చేస్తున్న బొగ్గును రైలు మార్గం, రోడ్డు మార్గం ద్వారా ప్రతి నిత్యం రవాణా చేయడం జరుగుతోంది. 39 గనులు ఉన్న సింగరేణిలో నిత్యం బొగ్గు ఉత్పత్తి, రవాణా జరుగుతున్న నేపథ్యంలో కొంత మొత్తంలో బొగ్గు స్టాక్ గా ఉండటం అత్యంత సహజం.

**- ఎంత స్టాక్ ఉందంటే..**

ఈ ఏడాది కూడా సింగరేణి సంస్థలో ఈ నెల 4వ తేదీ వరకు 26.51 లక్షల టన్నుల బొగ్గు వివిధ ఏరియాల్లోని గనులు, సీహెచ్పీల్లో నిలువగా ఉంది. ఇది గత పదేళ్ల స్టాక్ చరిత్రలో అత్యల్పం. స్టాక్ గా ఉన్న బొగ్గును ఎప్పటికప్పుడు రైలు మార్గం, రోడ్డు మార్గం ద్వారా అవసరమైన వినియోగదారులకు రవాణా చేయడం జరుగుతుంది. ఇది బొగ్గు కంపెనీలలో ఒక సహజమైన రవాణా పరిణామం.

**- గతంలో సగటున 50 లక్షల నిల్వలు..**

ముఖ్యంగా బొగ్గు ఉత్పత్తి ఎక్కువగా జరిగే నవంబరు నుంచి మే మాసాల మధ్య బొగ్గు నిల్వలు పేరుకుపోతూ ఉంటాయి. ఇలా ఉన్న బొగ్గు నిల్వలను పలు కారణాల వల్ల ఉత్పత్తి తగ్గిన సమయంలో వీటిని రోడ్డు, రైలు మార్గాల ద్వారా థర్మల్ కేంద్రాలకు సరఫరా చేస్తూ రావడం ఏళ్ల తరబడి కొనసాగుతూ వస్తున్న ఆనవాయితీ.

2014 నుంచి కూడా ఇదే విధంగా బొగ్గు నిల్వలు ఉంటున్న విషయం గమనార్హం. 201516లో 70 లక్షల టన్నులు, 201617 లో 74 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు రికార్డు అయింది. 2014 నుంచి 2024 వరకు సగటును 50 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు గనులు, సీహెచ్పీల వద్ద ఉన్న విషయం గమనార్హం.

వర్షాకాలం థర్మల్ విద్యుత్ అవసరాల కోసం స్టాక్ అత్యవసరం కూడా..
ముఖ్యంగా వర్షాకాలం కోసం కూడా బొగ్గు నిల్వలు ఉండటం అత్యవసరం. లేనిపక్షంలో థర్మల్ కేంద్రాలకు సరిపడా బొగ్గును రవాణా చేయలేని పరిస్థితులు ఉంటాయి. థర్మల్ పవర్ స్టేషన్ల అవసరాలకు 15 రోజులపాటు సరిపడేలా కనీసం 30 లక్షల టన్నుల బొగ్గు నిల్వలను సిద్ధంగా ఉంచడం జరుగుతుంది. తద్వారా వర్షాకాలంలో విద్యుత్ కేంద్రాలకు నిరాటంకంగా బొగ్గు సరఫరా చేయడానికి అవకాశం ఉంటుంది. దేశంలో ప్రతీ బొగ్గు కంపెనీ వద్ద కూడా ఇలాంటి నిల్వలు ఉండటం అత్యంత సహజం. అవసరం కూడా.

**- సైట్ విజిట్ సర్టిఫికేట్ ఎందుకు ప్రవేశపెట్టామంటే...**

సింగరేణి కాలరీస్ లో ఓవర్ బర్డెన్ తొలగింపు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు అతి కీలకమైనది. సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే బొగ్గు పొరలపై ఉండే పై మట్టి (ఓవర్ బర్డెన్) ను సకాలంలో తొలగించాల్సి ఉంటుంది. ఈ ఓవర్ బర్డెన్ తొలగింపు పనులను కాంట్రాక్టర్ల ద్వారా చేపట్టడం జరుగుతుంది.

సింగరేణి కాంట్రాక్టులను బహిరంగ టెండర్ల ద్వారానే కాంట్రాక్టర్లకు అప్పగించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఎక్కువశాతం ఓవర్ బర్డెన్ టెండర్లలో, కాంట్రాక్టర్లు స్థానిక భౌగోళిక- గనుల పరిస్థితులు, సామాజిక-రాజకీయ పరిస్థితులు, మౌలిక వసతులు మొదలైన వాటిని సమగ్రంగా అంచనా వేయకుండా టెండర్లలో పాల్గొంటున్నారు. స్థానిక పరిస్థితులపై అవగాహన, అంచనా లేక కొందరు కాంట్రాక్టర్లు ఓవర్ బర్డెన్ పనులను ఆపివేయడం లేదా మందకొడిగా నిర్వహించడం వంటివి చేశారు. దీని ఫలితంగా పనితీరు దెబ్బతిని, సింగరేణికి బొగ్గు ఉత్పత్తి లో నష్టం, కాంట్రాక్టర్లకు ఆర్థిక నష్టం జరుగుతూ, న్యాయ సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నాయి. శ్రీరాంపూర్ ఓసీ2 ప్రాజెక్టులో, శ్రీరాంపూర్ ఏరియాలోని ఐకే ఓసీలో సైట్ను సరిగ్గా అంచనా వేయకపోవడం వల్ల ఓవర్ బర్డెన్ తొలగింపు పనులను మధ్యలో వదిలేయడం జరిగింది. ఫలితంగా కంపెనీ నిర్దేశించుకున్న లక్ష్యాలకు విఘాతం కలిగింది.

**- సైట్ విజిట్ ముఖ్య ఉద్దేశం ఇదే..**

టెండర్లలో పాల్గొనే వారు పని ప్రదేశ పరిస్థితులు, భద్రతా ప్రమాణాలు, పనుల పరిధి తదితర అంశాలను పూర్తిగా అవగాహన చేసుకోవడమే సైట్ విజిట్ ముఖ్య ఉద్దేశం. అన్ని పరిస్థితులు, మార్పులను పరిగణలోకి తీసుకొని రేట్లు కోట్ చేస్తాడని నిర్ధారించడమే దీని లక్ష్యం. ఇది పోటీని పరిమితం చేయడానికి మాత్రం కాదు. ఆరోగ్యకరమైన పోటీ మరియు పనుల సమర్థవంతమైన అమలుకు దోహదపడేందుకు తీసుకున్న చర్య. సంపూర్ణ అవగాహనతో పకడ్బందీ ప్రణాళికతో ఓబి తొలగింపు జరుగుతుందని భావిస్తూ తీసుకున్న చర్య.

**- ఎప్పటి నుంచి ప్రవేశపెట్టారు..**

**- ఫలితం ఎలా ఉంది..**

సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన కేవలం సింగరేణిలోనే కాదు అనేక ప్రభుత్వ సంస్థలలో, ప్రైవేటు సంస్థల్లో కూడా ఇప్పటికే అమలులో ఉంది. సింగరేణిలో మే 2025 నుండి ఓవర్ బర్డెన్ టెండర్లకు సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనను ప్రవేశపెట్టారు. ఈ విధానం ఇప్పటికే లీ్ట్ర బిలీదీది (గుజరాత్), లీ్ట్ర బిఃశిదిలి, లీ్ట్ర విలీదీది, కొన్ని సౌర విద్యుత్ ప్రాజెక్టులు మరియు ఇపీసీ కాంట్రాక్టుల్లో అమల్లో ఉంది. సింగరేణిలోనే 2018, 2021, 2023 సంవత్సరాల్లో కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లకు సిఎంపీడీఐ (కోల్ ఇండియా అనుబంధ సంస్థ) సలహా మేరకు సైట్ విజిట్ సర్టిఫికేట్లు తప్పనిసరిగా చేశారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత మంజూరైన టెండర్లు ఎలాంటి సమస్యలు లేకుండా మంచి పనితీరుతో కొనసాగుతున్నాయి. సదరు కాంట్రాక్టు పనుల్లో ఓవర్ బర్డెన్ తొలగింపు పనులు నిరాటంకంగా జరుగుతున్నాయి. ఇతర సంస్థలలో కూడా సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం అమల్లో ఉండటం, కాంట్రాక్టర్ల నుండి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదు. సైట్ విజిట్ కోసం వచ్చే అన్ని కాంట్రాక్టర్లకు సింగరేణి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, సైట్ను సందర్శించిన ప్రతి కాంట్రాక్టర్కు సైట్ విజిట్ సర్టిఫికెట్లను సింగరేణి జారీ చేస్తోంది.

**- గత మెడికల్ బోర్డులపై ఏసీబీ విచారణ...**

సింగరేణిలో డిపెండెంట్, కారుణ్య ఉద్యోగాల నియామకాల కోసం మెడికల్ బోర్డును కొనసాగించడం జరుగుతోంది. అయితే ఈ ఉద్యోగ నియామకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని, పలువురు దళారులుగా మారి అమాయకులైన కార్మికులను మోసం చేస్తూ పెద్ద ఎత్తున డబ్బులు తీసుకుంటున్నారన్న ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం మెడికల్ బోర్డు ప్రక్షాళనలో భాగంగా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఏసీబీ విచారణలో ఇద్దరు ఉద్యోగుల ను అరెస్టు చేయడం కూడా జరిగింది. వారిపై శాఖాపరమైన చర్యలు కూడా తీసుకోవడం జరిగింది. ఈ మొత్తం వ్యవహారంపై ఏసీబీ విచారణ కొనసాగుతోంది. మరోవైపు సింగరేణి విజిలెన్స్ విభాగం కూడా ఈ ఆరోపణలపై డిపార్ట్మెంటల్ ఎంక్వైరీని కొనసాగిస్తోంది.




## ఈ నెల 7, 8 తేదీల్లో ఎఐటీయూసీ సెంట్రల్ కౌన్సిల్ సమావేశం...

**- కార్మికుల సమస్యలు, సింగరేణి భవిష్యత్తుపై చర్చలు...**

**- బ్రాంచ్ కార్యదర్శి సుధాకర్...**

**సత్తుపల్లి జూన్ 6 ప్రభాతవార్త:**



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటీయూసీ) సెంట్రల్ కౌన్సిల్ సమావేశం ఈ నెల 7, 8 తేదీలలో కొత్తగూడెంలోని ఆర్‌సీఓఏ క్లబ్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు ఎఐటీయూసీ సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్ తెలిపారు. ఈ సమావేశాలకు సింగరేణి పరిధిలోని ఆరు జిల్లాల నుంచి సుమారు 151 మంది యూనియన్ ప్రతినిధులు, నాయకులు హాజరుకానున్నారు. సమావేశంలో సింగరేణి సంస్థ ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణ, కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, యజమాన్యం, ప్రభుత్వాల విధానాలపై విస్తృత స్థాయిలో చర్చలు జరగనున్నాయని ఆయన వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న 11వ క్యాడర్ స్కీమ్ అమలు, వారసత్వ ఉద్యోగాల పునరుద్ధరణ, ప్రతి నెలా మెడికల్ బోర్డు సమావేశాల నిర్వహణ, మారుపేర్ల సమస్య పరిష్కారం, పర్క్స్‌పై విధిస్తున్న ఆదాయపు పన్ను భారం తొలగింపు, ప్రతి కార్మికునికి 200 గజాల ఇంటి స్థలం కేటాయింపు, రూ.30 లక్షల వడ్డీలేని గృహ రుణం మంజూరు వంటి అంశాలు కూడా ప్రధానంగా చర్చకు రానున్నాయని సుధాకర్ తెలిపారు. అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా మైన్స్, డిపార్ట్‌మెంట్లలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, జెన్‌కో నుంచి రావాల్సిన రూ.53 వేల కోట్ల బకాయిలను తక్కువే వసూలు చేయాలని సమావేశంలో డిమాండ్ చేయనున్నారు.

**- కొమరయ్య విగ్రహావిష్కరణ...**

ఈ నెల 8వ తేదీ సాయంత్రం 4 గంటలకు సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట పునఃప్రారంభించే మనుబోతుల కొమరయ్య కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి నుండి యూనియన్ నాయకులు, కార్మికులు, అభిమానులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్ పిలుపునిచ్చారు.

## ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్,ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం.....

**సత్తుపల్లి జూన్ 6 ప్రభాతవార్త :**
సత్తుపల్లి మండలంలో పూర్వ ప్రాథమిక తరగతులకు సంబంధించిన ఏడు పాఠశాలలో తాత్కాలిక ప్రాతిపదికపై ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులను నియమించుటకు అభ్యర్థులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ ఎన్ రాజేశ్వరరావు శనివారం పత్రికలకు తెలిపారు. మంజూరైన ఈ పాఠశాలల్లోని ఆవరణ, పరిధిలోని అంగనవాడి కేంద్రాల్లోని నాలుగేళ్ల పిల్లలకు విద్య బోధించడానికి గాను ప్రతి కేంద్రానికి ఇన్స్ట్రక్టర్ ఆయా చొప్పుననియమించనున్నారు. మండలంలో ఏడు పాఠశాల లు అయినా ఎంపీపీఎస్ అయ్యగారి పేట, ఎంపీపీ ఎస్ ఎన్టీఆర్ నగర్, ఎంపీ యుపిఎస్ సిద్ధారం, ఎంపీ యుపిఎస్ రుద్రాక్ష పల్లి, ఎంపీపీ ఎస్ కాకర్లపల్లి బోడు, ఎంపీపీ ఎస్ గుడిపాడు, ఎంపీపీ ఎస్ బొగ్గపాడు, పై పాఠశాలల్లో నియమించనున్నారు. తాత్కాలిక ప్రాతిపదికపై నియమించనున్న ఇన్స్ట్రక్టర్కు గౌరవ వేతనం నెలకి 8 వేల రూపాయల చొప్పున, ఆయాకు 6000 రూపాయలు చొప్పున ఇవ్వనున్నారు. 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలు వయస్సు కలిగి అదే ప్రాంతానికి చెందిన పంచాయతీకి సంబంధించిన వారై ఉండి న వారు అర్హులు. దరఖాస్తు ఈనెల తొమ్మిదవ తేదీ చివరితేదీ కాగా, పదో తేదీన దరఖాస్తుల పరిశీలించి, 11వ తేదీన జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అభ్యర్థుల ఎంపిక పూర్తి అవుతుందని ఎంఈఓ రాజేశ్వరరావు తెలిపారు. ఇన్స్ట్రక్టర్ కు విద్యార్హతలు ఇంటర్మీడియట్, ఆయాకు విద్యార్హత పదవ తరగతి కలిగి ఉండాలని ఎంఈఓ తెలియజేశారు.

# మత్స్య రైతులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి..

**కూసుమంచి, జూన్ 6 (ప్రభాతవార్త ) :**

చేపల పెంపకం దారులైన రైతులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ మత్స్య కారులకు జరుగుతున్న జలాశయాలలో చేపల పెంపకం యాజమాన్య పద్ధతులు అను అంశంపై మూడు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమములో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, మహబూబాబాద్, పెద్దపల్లి, సూర్యాపేట, ఆదిలాబాద్ ఖమ్మం జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు



హాజరైనారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినరిటైర్డ్ అధికారి వి. శ్రీనివాస్ మాట్లాడుతూ.... తెలంగాణ మత్స్యకారులు, మత్స్య రైతులు ఆక్వాకల్చర్ రంగంలో ముందుకు రాణించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సబ్సిడీ పథకాలతో పాటు బ్యాంకులలో రైతులకు ఉండే వివిధ పథకాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు లోన్లను కూడా ఉపయోగించుకొని ఆక్వా రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని కోరారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ జి.విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ....మత్స్య పరిశోధన స్థానం పాలేరు మత్స్య శాస్త్రవేత్తలు మీకు అందిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని వారు అందించిన ఈ ఉపకరణాలను ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పాలేరు మత్స్య పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ ఎం. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ...జలాశయాలలో చేపల పెంపకం యాజమాన్య పద్ధతుల మీద ఇక్కడ నేర్చుకున్న ప్రతి విషయాన్ని మన తెలంగాణ మత్స్య రైతులు ఆచరణలో పెట్టి మంచి లాభాలని పొందాలని కోరారు. అలాగే ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశాన్ని మీ తోటి సహచరులకు మిత్రులకు కూడా తెలియపరచాలని కోరారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం నుంచి విచ్చేసిన శాస్త్రవేత్త డాక్టర్ జి. గణేష్ మాట్లాడుతూ.. దడీలలో (కంచెలలో) చేపల పెంపకం చేసేటప్పుడు స్థల ఎంపిక గురించి, దడి నిర్మాణం గురించి, కంచె నిర్మాణం గురించి కంచెలలో చేపల పెంపకంలో పాటించవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి తెలంగాణ మత్స్య కారులకు వివరించారు. అనంతరం శిక్షణ పొందిన రైతులకు ప్రశంస పత్రాలను అందించారు.




# ప్రజల కష్టసుఖాల్లో నేనున్నా.. మాజీ ఎమ్మెల్యే కందాల

**కూసుమంచి, జూన్ 6(ప్రభాతవార్త ) :**

ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడమే ప్రజాప్రతినిధుల అసలైన బాధ్యత అని మరోసారి చాటిచెప్పుతూ పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుని మానసిక ధైర్యాన్ని నింపారు. శనివారం మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన లోడిగా రాములమ్మ, గాంతి లచ్చిరెడ్డి కుటుంబాలను, అలాగే చౌటుపల్లి-చేగొమ్మ గ్రామాలకు చెందిన సట్టు కోటమ్మ, మరికంటి వెంకటనారాయణ కుటుంబాలను వారి నివాసాల్లో కలిసి పరామర్శించారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలు ధైర్యంగా



ఉండాలని, కష్టకాలాన్ని అధిగమించేలా మానసిక స్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. అనారోగ్య బాధితులకు పరామర్శ.. వైద్య సహకారానికి హామీఅనంతరం కూసుమంచి గ్రామానికి చెందిన కొక్కిరేణి వీరస్వామి మందనాగుల అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకుని వారి నివాసాలకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పొందుతున్న వైద్యం, ఆరోగ్య స్థితిగతులపై కుటుంబ సభ్యులతో చర్చించారు. అవసరమైతే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కుసుమంచి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కనకం మైసయ్యతో కాసేపు ముచ్చటించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు సంతోషంగా ఉన్నప్పుడు మాత్రమే కాకుండా కష్టాల్లో ఉన్నప్పుడు కూడా వారితో ఉండటం తన బాధ్యతగా భావిస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజల ప్రేమాభిమానాలే తనకు బలమని, వారి సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే పర్యటనతో బాధిత కుటుంబాలకు ధైర్యం, భరోసా లభించిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## వ్యకాస జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**కూసుమంచి, జూన్ 6(ప్రభాతవార్త ) :**



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని కూసుమంచి మండల అధ్యక్ష కార్యదర్శులు పిలుపునిచ్చారు. ఈనెల 10వ తేదీన ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ...ఈ మహా సభలకు ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి .వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం వ్యవసాయ కార్మిక సంఘం అని, ఉపాధి హామీ కార్మికుల హక్కుల కోసం, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలను రద్దు చేయాలని, వ్యవసాయ కార్మికుల కోసం, చిన్న సన్న కారు రైతాంగం కోసం మరెన్నో పోరాటాలు నిర్వహించిన సంఘం వ్యవసాయ కార్మిక సంఘం అని తెలియజేశారు. ఈ జిల్లా మహాసభలకు ప్రజలు, వ్యవసాయ కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శీలం గురుమూర్తి, కందుల బాబు,హరిలాల్, గుగులోత్ నాగేశ్వరరావు, ఉపేందర్, ప్రసాద్, పాల్గొన్నారు.

## సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**



నేలకొండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆ సొసైటీ చైర్మన్ తీగ రమణయ్య వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సహకార సంఘం కార్యాలయం నందు రైతులకు పెసర విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ తీగ రమణయ్య మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి విధానంతో అధిక దిగుబడులు సాధించాలని చెప్పారు. సొసైటీ ఆధ్వర్యంలో 10 క్వింటాల పెసర విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిఏసిఎస్ సొసైటీ సీఈవో ఖమ్మం వెంకటేశ్వర్లు, సిబ్బంది కనపర్తి నాగేందర్, డైరెక్టర్ నున్నా అనిల్ కుమార్, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత ఆరోగ్య శిభిరం విజయవంతం

**నేలకొండపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**

శ్రీరక్ష చారిటీ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఆరెగూడెం గ్రామం నందు నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిభిరం విజయవంతమైంది. ఈ శిభిరంలో లివర్, కిడ్నీ సంబంధిత వ్యాధుల పై డాక్టర్ జివి అవగాహన కల్పించడంతో పాటు ఉచిత రక్త పరీక్షలు, షుగర్ పరీక్షలు, బీపీ పరీక్షలు నిర్వహించారు. అలాగే, ప్రజలకు ఆరోగ్య సలహాలు అందించి వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. వైద్య పరీక్షల అనంతరం రోగులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఆరెగూడెం గ్రామ సర్పంచ్ వడ్డే విశాల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిభిరంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు.

## సిలార్బీ సేవలు అభినందనీయం

**నేలకొండపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహించిన ఎండి. సిలార్బీ సేవలు అభినందినీయమని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడించారు. నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తూ కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంకు బదిలీ పై వెళ్తున్న అటెండర్ ఎండి.సిలార్బీ కి శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది శాలువలు కప్పి పూల బొకేలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం సూపరిండెంట్ రాజ్యలక్ష్మి, సిబ్బంది నవీన్, కృష్ణ, ఉపేందర్, నాగరాజు, ఆఫ్రిద్, అప్సర్, మైబూబీ,శాస్త్రి పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు, కల్తీ వ్యాపారస్తులను అరికట్టాలి

**తల్లాడ జూన్ 6 ప్రభాతవా ర్త .**

.ఏ ఐ యూ కె ఎస్ ఆధ్వర్యంలో తల్లాడ తాసిల్దార్ కార్యాలయంలో సీ ని య ర్ అ సి స్టెం ట్ స్టాలిన్ కు వినతి పత్రం అందిం చారు. సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐ యు కె స్ ) ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు కొండే వెంకటేశ్వర్లుమాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం భారతదేశ ఆర్థిక వ్యవస్థ నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ను మోడీ ప్రాణ గొప్పలు చెప్పుకుంటూ ప్రజల పైన పెనుబారాలు మోపుతున్నదని వారు అన్నారు. వ్యవసాయ ఉత్పత్తి కరాల ధరలో నిరంతరం పెరుగుతూనే ఉన్నాయని గ్రామీణ ప్రజల భూమి లేని వారికి భూమి ఇండ్లు లేని వారికి ఇల్లు ఉద్యోగ ఉపాధి ఇవ్వాలని ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలో చిన్న సన్నగార మరియు మధ్యతరగతి రైతులందరికీ పూర్తి రుణమాఫీ చేయాలని వారు అన్నారు. రైతంగానికి అవసరమైన అన్ని రకాల విత్తనాలు ఎరువులు పురుగుమందులు ఉచితంగా ఇవ్వాలని, పాత రుణాలు రద్దుచేసి కొత్తగా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని వ్యవసాయానికి అవసరమైన వనము సగం సబ్సిడీపై ఇవ్వాలని కనీస మద్దతు ధరలు నిర్ణయించి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని విత్తనాలు పురుగుమందులను అరికట్టాలని కోరారు.



## ప్రీ ప్రైమరీ బోధనకు ఇన్‌స్ట్రక్టర్, ఆయాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**కూసుమంచి, జూన్ 6 (ప్రభాతవార్త ) :**

మండలంలోని ఏడు పాఠశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి గాను పూర్వ ప్రాథమిక తరగతుల నిర్వహణకు అనుమతులు వచ్చినట్లు ఎంఈవో రాయల వీరస్వామి తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఆయా పాఠశాలల్లో ఒక ప్రీ ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్ , ఒక ఆయా పోస్టును తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. యూపీఎస్ చౌటపల్లి , యూపీఎస్ నాయకన్ గూడెం, పిఎస్ పాలేరు , పిఎస్ కూసుమంచి ఎస్సీ కాలనీ, పిఎస్ కుసుమంచి, పిఎస్ చేగొమ్మ ,పిఎస్ జీళ్ల చెర్వు పాఠశాలల్లో ప్రీప్రైమరీ బోధనకు ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ ఆపైన అర్హత ఉండాలని, ఆయా పోస్టుకు 7 తరగతి ఆపైన ఉండాలని తెలిపారు. ఎంపికైన వారికి ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు నెలకు రూ.8,000, ఆయా పోస్టుకు రూ.6,000 గౌరవ వేతనం అందజేయనున్నట్లు తెలిపారు.అభ్యర్థులు సంబంధిత హాబిటేషన్, గ్రామం లేదా మండలానికి చెందిన వారై ఉండాలని, 18 నుంచి 44ఏళ్ల మధ్య వయస్సు కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయని మండల విద్యాధికారి వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణ జూన్ 8 నుంచి 9 వరకు జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు మండల విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

# నయాబ్ నయవంచన..!

- ర్యాంపు పేరుతో రూ.90 లక్షల దోపిడి
- ఇసుక ర్యాంపు ఎర.. బాధితుల బతుకులు బజారు!
- ఐదేళ్లుగా మోసం.. చివరకు ఇంటి ముందు ధర్నా!
- మంత్రి, ఎమ్మెల్యేకు మొర.. ఫలితం శూన్యం
- ప్రాణాలు పోయినా కదలమన్న బాధితులు!
- ర్యాంపు రాలేదు.. అప్పులే మిగిలాయంటూ ఆవేదన
- ఎమ్మెల్యే అనుచరుడి ఆగడాలపై భద్రాచలంలో దుమారం
- పేదల కన్నీళ్లపై రాజకీయ జులుం



బాధితులతో వాగ్వివాదం పెట్టుకుంటున్న నిందితుని కుటుంబ సభ్యులు



బాధితులు

**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త :**
ఇసుక ర్యాంపు ఇప్పిస్తానంటూ నమ్మించి రూ.90 లక్షలు వసూలు చేసిన వ్యక్తి.....! ఐదేళ్ళ గడిచినా మాట నిలబెట్టుకోకపోవడంతో బాధితులు చివరకు రోడ్డెక్కారు.....! అప్పులు చేసి ఇచ్చిన డబ్బులు తిరిగి రాక, వడ్డీల భారంతో కుంగిపోయిన కుటుంబాలు కన్నీటి పర్యంతమవుతున్నాయి....!న్యాయం కోసం ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో శనివారం భద్రాచలంలో నిందితుడి ఇంటి ముందు ధర్నాకు దిగారు...

బాధితుల కథనం ప్రకారం, భద్రాచలం ప్రాంతానికి చెందిన నయాబ్ అనే వ్యక్తి తన రాజకీయ పలుకుబడిని చూపిస్తూ ఇసుక ర్యాంపు ఇప్పిస్తానని హామీ ఇచ్చాడు. అతని మాటలు నమ్మిన ఖమ్మంకు చెందిన పలువురు వ్యాపారులు, మధ్యవర్తుల ద్వారా సుమారు రూ.90 లక్షలు చెల్లించారు. అయితే నెలలు గడిచాయి... సంవత్సరాలు గడిచాయి... కానీ ర్యాంపు మాత్రం రాలేదు. డబ్బులు తిరిగి అడిగితే హామీలు, మభ్యపెట్టే మాటలే తప్ప ఒక్క రూపాయి కూడా తిరిగి రాలేదని బాధితులు వాపోయారు.

ఐదేళ్లుగా డబ్బుల కోసం తిరుగుతూనే ఉన్నామని, చివరకు అప్పులు తీర్చేందుకు తమ ఆస్తులు కూడా అమ్ముకోవాల్సి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు అప్పుల బాధతో కుటుంబాలను పోషించలేని పరిస్థితికి చేరుకున్నారని, మరికొందరు అప్పిచ్చిన వారి ఒత్తిళ్లతో తీవ్ర మానసిక వేదన అనుభవిస్తున్నారని తెలిపారు.

ఈ వ్యవహారంపై జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్లామని, ఫిర్యాదులు ఇచ్చినా తమకు న్యాయం జరగలేదని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రశ్నిస్తే బెదిరింపులు ఎదురవుతున్నాయని, తమ డబ్బులు తిరిగి వచ్చే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. ఈ తరుణంలో శనివారం నిందితుడి ఇంటి ముందు బైఠాయించి నిరసన చేపట్టిన బాధితులు ప్రాణాలు పోయినా ఇక్కడి నుంచి కదలము అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వారి కన్నీటి గాథ స్థానికులను కలచివేసింది. చివరకు పలువురు రాజకీయ నాయకులు జోక్యం చేసుకుని బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను తాత్కాలికంగా విరమించారు.

అయితే ఈ ఘటన భద్రాచలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాజకీయ అండతో మోసాలు జరుగుతున్నాయా? బాధితులకు న్యాయం ఎప్పుడు? అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. రూ.90 లక్షల వ్యవహారం ఎలాంటి మలుపు తిరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.

# ప్రజల ప్రాణ రక్షణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

- గోదావరి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, జూన్ 6 ప్రభాతవార్త:**



గోదావరి వరదల నేపథ్యంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ,అదనపు కలెక్టర్ వేణుగోపాల్, తదితర అధికారులతో కలిసి గోదావరి వరదల సన్నద్ధతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వరదల వల్ల ముంపునకు గురయ్యే గ్రామాలను ముందుగానే గుర్తించి ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షి ంచేందుకు బోట్లు, నాటుపడవలు, లైఫ్ జాకెట్లు, తాడులు, టార్చ్‌లైట్లు, హ్యాండ్ మైకులు, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజలను ముంపు పరిస్థితులు ఏర్పడిన తర్వాత కాకుండా ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించేలా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. గోదావరి నీటిమట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వరద పరిస్థితులపై ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నంబర్లను సేకరించి సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని చెప్పారు. విద్యుత్, తాగునీరు, వైద్య సేవలు, నిత్యావసర వస్తువుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా సంబంధిత శాఖలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసే ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు మండల, జిల్లా స్థాయిల్లో కూడా కంట్రోల్ రూములు సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణీలు, వృద్ధులు, చిన్నారులు, దివ్యాంగులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైతే ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. 108 అంబులెన్సులు, అత్యవసర మందులు, పాము కాటు, తేలు కాటు నివారణ వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు, డ్రైనేజ్ శుభ్రత, మంచినీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగిపొర్లే సమయంలో ప్రజలు దాటకుండా ప్రమాద హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. పశువుల రక్షణకు కూడా తగిన చర్యలు తీసుకోవాలని, పశువైద్య సేవలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.73 అడుగుల వరకు గోదావరి వరదలు వచ్చినా ఎదుర్కొనే విధంగా అన్ని శాఖలు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మాట్లాడుతూ ముంపు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పునరావాస కేంద్రాలు, రెస్క్యూ బృందాలు, అవసరమైన సామగ్రి సిద్ధంగా ఉంచామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలతో సమన్వయం చేస్తూ పనిచేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దొంగతనాలు పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండండి...

- డివిజన్ ప్రజలకు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్ విజ్ఞప్తి...

**సత్తుపల్లి జూన్ 6 ప్రభాతవార్త:**



గత కొన్ని రోజుల నుంచి కల్లూరు డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో దొంగలు ప్రజలకు కంటికి నిద్ర లేకుండా చేస్తున్నారు. దొంగతనాలకు పాల్పడే ముఠా పగలు రెక్కీలు నిర్వహించి రాత్రిళ్ళు ప్రజలు గాఢ నిద్రలో ఉన్నది గమనించి ఆ సమయాల్లో దొంగలు ఇళ్లల్లోకి దొరబడి వారికి దొరికినది బంగారం నగదు ఇతర విలువైన వస్తువులు దోచుకెళ్తున్నారని ప్రజల్లో భయాందోళన నెలకొన్నాయి. ఈ దొంగతనాలు పట్ల డివిజన్ వ్యాప్తంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కల్లూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వసుంధర యాదవ్ ఐపిఎస్ శనివారం పత్రికల ద్వారా విజ్ఞప్తి చేశారు.ఇటీవల కాలంలో గృహ చోరీలు, రాత్రివేళ దొంగతనాలు ఇతర ఆస్తి సంబంధిత నేరాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కల్లూరు డివిజన్ పోలీసు శాఖ ప్రజలకు కొన్ని ముఖ్యమైన సూచనలు జారీ చేసింది.ప్రతి పౌరుడు తమ ఇల్లు, కుటుంబం విలువైన ఆస్తుల రక్షణ కోసం క్రింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.భద్రత కోసం తీసుకోవాల్సి నజాగ్రత్తలుఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు రాత్రి నిద్రించే ముందు తలుపులు, కిటికీలు సక్రమంగా తాళం వేసి ఉన్నాయో నిర్ధారించుకోవాలి. ఇంట్లో అధిక మొత్తంలో నగదు, బంగారం ఇతర విలువైన వస్తువులు నిల్వ ఉంచకుండా బ్యాంకు లాకర్లను వినియోగించాలి. ఇంటి పరిసరాల్లో తగిన వెలుతురు ఉండేలా చూడాలి.బలమైన తాళాలు, సెక్యూరిటీ డోర్లు ఇతర భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలి.అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలి.ఇళ్లు, వ్యాపార సంస్థలు ఇతర ముఖ్య ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలి.బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో పొరుగువారికి లేదా బంధువులకు సమాచారం ఇవ్వాల అని ఏసీపీ తెలిపారు.

**- రాత్రి వేళల్లో ప్రత్యేక నైట్ పెట్రోలింగ్**

గ్రామాలు, కాలనీలు ప్రధాన రహదారులపై మొబైల్ పెట్రోలింగ్,నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా., సీసీటీవీ ఫుటేజ్ విశ్లేషణ సాంకేతిక ఆధారాల సేకరణ. నేర ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు.ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టడం సాధ్యమవుతుంది. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా కార్యకలాపాల గురించి వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు లేదా డయల్100 కు సమాచారం అందించగలర అని ఏ సి పి వసుంధర యాదవ్ ఐపీఎస్ తెలియజేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యం

- ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయి...
- గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులను నివారించవచ్చు...
- కారుకొండ రామవరం గ్రామసభలో జిల్లా కలెక్టర్ అంకిత్

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**
గ్రామ సభలు ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేసే సమర్థవంతమైన వేదికలని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధం, వర్షాకాలంలో అంటువ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రామ సభకు జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6వ తేదీ నుండి అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా అమలు చేయబడుతోందని తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని అన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పంట మార్పిడి విధానాలను అనుసరించాలని, వ్యవసాయ శాఖ సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పంటల దిగుబడులు పెరిగేలా ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు.గ్రామాల్లో సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే అలవాటు ప్రతి కుటుంబం అలవరచుకోవాలని కోరారు.




గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐఆర్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హుల పేర్లను జాబితా నుండి తొలగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు, డిజిటల్ విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, రైతులు, గ్రామస్థులు పంట పొలాలకు వెళ్లే రహదారుల అభివృద్ధి, గ్రామంలోని విద్యుత్ అదనపు లైన్లు , అంతర్గత రహదారుల నిర్మాణం, తాగునీటి కి ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలపై స్పందించిన కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను వెంటనే చర్యలు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, మాలోత్ భారతి, ఎంపీడీఓ, జి.సుస్మిత మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.